


www.aksharamtelugudaily.com

సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 5 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 290 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కేప్‌టౌన్‌లో చరిత్ర సృష్టించిన టీమిండియా..

చిరస్మరణీయ విజయంతో సిరీస్ సమం



● 2లో

## పాలమూరు'కు పెండింగ్ అనుమతులను

# క్లియర్ చేయండి

-ప్రాధాన్యతల దృష్ట్యా జాతీయ హెూదా దక్కేలా చూడండి
-కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌కు రేవంత్, ఉత్తమ్ వినతి
-హెూదా ఇవ్వలేం.. ఇతర స్కీంల కింద 60% నిధులిస్తాం:షెకావత్
-అదనపు ఐపీఎస్ పోస్టులివ్వాలని అమిత్ షాను కోరిన రేవంత్
-సవరించిన ప్రతిపాదనల ప్రకారం మెట్రో రెండో దశ చేపడదాం
-మూసీ రివర్ ఫ్రంట్‌కు సహకరించాలని హర్దీప్ సింగ్‌కు వినతి
-టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై యూపీఎస్సీ ఛైర్మన్‌తో నేడు రేవంత్ భేటీ



**న్యూఢిల్లీ, జనవరి 4(అక్షరం న్యూస్):**
"తెలంగాణలోని కరువు, ఫ్లోరైడ్ పీడిత జిల్లాలకు సాగు, తాగు నీరు అందిచేందుకు చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అత్యంత కీలకమైనది. దీని ద్వారా హైదరాబాద్ నగరానికీ తాగునీరు సరఫరా చేయాల్సి ఉంది. ఇప్పటికే పలు అనుమతులు లభించాయి. సవివర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)లోని హైడ్రాలజీ, ఇరిగేషన్ ప్లానింగ్, కాస్ట్ ఎస్టిమేట్ అండ్ బీసీ రేషియో, అంతరాష్ట్ర డైరెక్టరేట్ అనుమతులు కేంద్ర జల సంఘం పరిశీలనలో ఉన్నాయి. వాటికి వెంటనే ఆమోదం వచ్చేలా చూడండి" అని సీఎం రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కోరారు. 2021 జూలై 15న కేంద్రం జారీ చేసిన గెజిట్ ప్రకారం 2022 సెప్టెంబరు 13న కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)కు డీపీఆర్‌ను

మిగతా 2లో..

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న వైఎస్ షర్మిల

నాన్న అడుగు జాడల్లో నడుస్తున్నా'..
హస్తం పార్టీలో వైఎస్సార్‌టీపీ విలీనం



న్యూఢిల్లీ: వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరారు. న్యూఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ.. వైఎస్సార్ టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం సంతోషంగా ఉందన్నారు. నేటి నుంచి కాంగ్రెస్‌లో వైటీపీ ఒక భాగమని చెప్పారు. దేశంలోనే అతిపెద్ద పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. దేశంలో అన్ని వర్గాలను న్యాయం చేసే పార్టీ అని వెల్లడించారు. వైఎస్సార్ తన జీవితమంతా కాంగ్రెస్ కోసమే పనిచేశారని చెప్పారు. మా నాన్న అడుగు జాడల్లోనే నడుస్తున్నాని పేర్కొన్నారు.

మిగతా 2లో..

## మళ్లీ జడలువిప్పుతున్న కరోనా..!

### ఈ రెండు లక్షణాలు సైతం కొవిడ్‌కు సంకేతమే..!

**హైదరాబాద్, జనవరి 4(అక్షరం న్యూస్):**
కరోనా మహమ్మారి కొత్త వేరింట్ ఆరోగ్య నిపుణులను ఆందోళనకు గురి చేస్తున్నది. వేరియంట్ కారణంగా అనేక దేశాల్లో రోజువారీ కేసుల సంఖ్య వేగంగా పెరుగుతున్నది. భారత్‌లో గత 24గంటల్లో 760 మందికి కొవిడ్ పాజిటివ్‌గా తేలింది. కొత్త కేసులతో కలిపి యాక్టివ్ కేసుల సంఖ్య 4,423కి పెరిగింది. జేఎన్.1 వేరియంట్ ప్రపంచవ్యాప్తంగా ముప్పును పెంచుతున్నట్లుగా కనిపిస్తోందని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. వైరస్ ఉధృతిని నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచించారు.
వేరియంట్‌ను అర్థం చేసుకునేందుకు ఇప్పటి వరకు నిర్వహించిన అధ్యయనాలు చాలా వ్యక్తుల్లో ఇన్‌ఫెక్షన్ విషయంలో తేలికపాటి లక్షణాలు ఉన్నట్లుగా తేలింది. వైరస్ కేవలం కొమొర్బిడిటీలతో బాధపడే, రోగ నిరోధశక్తి బలహీనంగా ఉన్న వారిలో మాత్రమే తీవ్రమైన సమస్యలు వచ్చే

మిగతా 2లో..



## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు షెడ్యూల్‌ను

# ప్రకటించిన ఈసీ..

### 29న పోలింగ్..!

**హైదరాబాద్, జనవరి 4(అక్షరం న్యూస్):**
తెలంగాణలోని రెండు ఖాళీగా ఉన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల ఉప ఎన్నిక కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం షెడ్యూల్‌ను ప్రకటించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డి శాసనసభ ఎన్నికల్లో గెలుపొందడంతో ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఉప ఎన్నికకు షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ నెల 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు తెలిపింది. అదే రోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలుకానున్నది. 18వ తేదీతో నామినేషన్ల గడువు ముగియనున్నది. 19న నామినేషన్ల పరిశీలన, 22 వరకు నామినేషన్ల ఉప సంహరణకు గడువు ఉంటుంది. 29న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుంది. ఫిబ్రవరి 1న ఫలితాలను ప్రకటించనున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. తెలంగాణలోని రెండు స్థానాలతో పాటు




యూపీలోని ఒక ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.

## కేసీఆర్‌ను పరామర్శించిన

# ఏపీ సీఎం జగన్



**హైదరాబాద్, జనవరి 4(అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించారు. గురువారం తాడేపల్లి నుంచి హైదరాబాద్‌కు వచ్చిన సీఎం జగన్.. బంజారాహిల్స్ నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి వెళ్లారు. అక్కడ జగన్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు
కేసీఆర్ ఇటీవలే తన ఫామ్‌హౌస్‌లో జారిపడటంతో తుంటి ఎముక విరిగిన విషయం తెలిసిందే. సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో కేసీఆర్‌కు వైద్యులు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీని విజయవంతంగా నిర్వహించారు. ఆ తర్వాత కొన్ని రోజులకు డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం కేసీఆర్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే సీఎం జగన్.. కేసీఆర్‌ను పరామర్శించారు. బీఆర్ఎస్ అధినేత ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరామర్శించారు.

# సర్కారు చేతికి ధరణి!

ఇకపై రికార్డుల నిర్వహణ ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలోనే..
ఎన్ఐసీ లేదా టీఎస్‌టీఎస్‌కు చాన్స్
ముమ్మర కసరత్తు చేస్తున్న ప్రభుత్వం
ప్రస్తుతం టెర్రాసిస్ అనే ప్రైవేటు సంస్థ నేతృత్వంలో ధరణి రికార్డుల నిర్వహణ
ఆ సంస్థను తప్పించేందుకు సన్నాహాలు

● 2లో




## కానిస్టేబుల్ అభ్యర్థులకు

# గుడ్‌న్యూస్..!

పోస్టుల భర్తీపై హైకోర్టు కీలక ఆదేశాలు..!

● 2లో



## విద్యుత్తు వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచండి

అందుకు ప్రణాళికలు సిద్ధం చేయండి
2031-32 అవసరాలు దృష్టిలో పెట్టుకోండి
విద్యుత్తుపై సమీక్షలో మంత్రి భట్టి ఆదేశం

● 2లో



# కేప్‌టౌన్‌లో చరిత్ర సృష్టించిన టీమిండియా..

దక్షిణాఫ్రికా గడ్డపై భారత జట్టు నయా చరిత్ర సృష్టించింది. అందని ద్రాక్షలా ఊరిస్తున్న టెస్టు సిరీస్‌ను ఒడిసి పట్టకున్నా అద్భుత విజయంతో సిరీస్‌ను సమం చేసింది.. సిరీస్ డిసైడర్‌లో సఫారీ జట్టు నిర్దేశించిన 79 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ 3 వికెట్ల నష్టానికే ఛేదించింది. తద్వార కేప్‌టౌన్(%ఝుజూవ ఽశీఽఅ%)లో తొలి టెస్టు విజయం నమోదు చేసిన ఆసియా జట్టుగా భారత్ రికార్డు నెలకొల్పింది. ఎయిడెన్ మర్క్‌రమ్(106) వీరోచిత శతకంతో జట్టుకు స్వల్ప ఆధిక్యాన్ని అందించినా.. యశస్వీ జైస్వాల్(28), రోహిత్ శర్మ(17 నాటౌట్) మెరుపు బ్యాటింగ్‌తో 7 వికెట్ల తేడాతో గెలుపొందింది.

తొలి రోజే 23 వికెట్లు పడిన కేప్‌టౌన్ పిచ్‌పై రెండో రోజే ఫలితం తేలిపోయింది. ఊహించినట్టుగానే టీమిండియా చిరస్మరణీయ విజయం నమోదు చేసింది. సెషన్ సెషన్‌కు ఆధిపత్యం మారుతూ వచ్చిన మ్యాచ్‌లో టీమిండియా బౌలర్ల విజృంభణతో సఫారీ జట్టు చేతులెత్తేసింది. బుమ్రా ఆరు వికెట్లతో సఫారీల నడ్డి విరవడంతో రెండో ఇన్నింగ్స్‌లో సఫారీ జట్టు 176 రన్స్‌కే పరిమితమైంది.
స్వల్ప ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ(17), యశస్వీ జైస్వాల్(28) టీ20 తరహాలో రెచ్చిపోయారు. యశస్వీ ఔటయ్యాక శుభ్‌మన్ గిల్(10)ను రబడ వెనక్కి పంపాడు. జాన్‌సెన్ ఓవర్లో విరాట్ కోహ్లీ(12) ఔటయ్యాక.. శ్రేయస్ అయ్యర్(4) బౌండరీతో జట్టును గెలిపించాడు.

రెండో రోజు 62/3 తో ఇన్నింగ్స్ ఆరంభించిన సఫారీ జట్టు 176 పరుగులు చేయగలిగిందంటే అదంతా మర్క్‌రమ్ చలవే. బౌలర్లకు స్వర్గధామమైన కేప్‌టౌన్ పిచ్‌పై మర్కర్‌రమ్ సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. ఓ వైపు వికెట్లు పడుతున్నా దంచికొడుతూ భారత్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. 99 బంతుల్లోనే సెంచరీ సాధించిన మర్క్‌రమ్.. 17 ఫోర్లు, 2 సిక్సర్లతో 106 రన్స్ కొట్టాడు. సిరాజ్ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి రోహిత్ చేతికి చిక్కాడు. ఆ తర్వాత కాసేపటికే ప్రొటీస్ ఇన్నింగ్స్ ముగిసింది. బుమ్రా ఆరు వికెట్లతో సత్తా చాటాడు.

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఎల్గర్ సేనకు ఆదిలోనే సిరాజ్ చుక్కలు చూపించాడు. బుల్లెట్ లాంటి బంతులతో టాపార్డర్‌ను వణికించాడు. మర్క్‌రమ్(0), ఎల్గర్(4), జొర్జి(2)లను ఔట్ చేసిన సిరాజ్.. కేవలం 15 పరుగులు మాత్రమే ఇచ్చి 6 వికెట్లు కూల్చాడు. బుమ్రా, ముకేశ్ తలా రెండు వికెట్లు తీయడంతో సఫారీ జట్టు 55 పరుగులకే కుప్పకూలింది.
అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు రబడ షాకిచ్చాడు. యశస్వీ జైస్వాల్()ను బౌల్డ్ చేశాడు. రోహిత్ శర్మ(39), శుభ్‌మన్ గిల్(0) ధాటిగా ఆడి.న ఔటయ్యాక కోహ్లీ(46) మరోసారి ఒంటరి పోరాటం చేశాడు. కానీ, 11 బంతుల వ్యవధిలోనే ఇండియా ఆఖరి ఆరు వికెట్లు కోల్పోయి 153 పరుగులకే ఆలౌటయ్యింది. దారుణం ఏంటంటే.. తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా ఆరుగురు ప్లేయర్లు డకౌట్‌గా వెనుదిరిగారు.

## పాలమూరు'కు పెండింగ్ అనుమతులను

# క్లియర్ చేయండి

సమర్పించామని నివేదించారు. ప్రాజెక్టు నిర్మాణ అంచనా వ్యయం రూ.55086 కోట్లు అని పేర్కొన్నారు. దేశంలో ఏ ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్నా సాంకేతిక సలహా కమిటీ (టీఏసీ) అనుమతి తప్పనిసరని వివరించారు. ఈ ప్రతిష్ఠాత్మక ఎత్తిపోతలకు మైనర్ ఇరిగేషన్‌లో మిగిలిన 45 టీఎంసీలతో పాటు కృష్ణా డెల్టాకు పోలవరం ద్వారా తరలించే 80 టీఎంసీల్లో సాగర్ ఎగువ రాష్ట్రాలు వాడుకోవడానికి ఇచ్చిన వెసులుబాటుతో 45 టీఎంసీల (మొత్తం 90 టీఎంసీలు) నికర జలాలు దక్కాయని గుర్తు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు, 1,226 గ్రామాలతో పాటు హైదరాబాద్‌కు తాగు నీరు సరఫరా చేయాల్సి ఉందని.. ఈ ప్రాధాన్యతల దృష్ట్యా కేంద్ర జల సంఘంలోని ఆయా డైరెక్టరేట్లతో పాటు టీఏసీ అనుమతి వచ్చేలా చూసి జాతీయ హోదా కల్పించాలని విన్నవించారు. కాగా, పాలమూరు ఎత్తిపోతలకు అదనపు నిధుల కేటాయింపుపై షెకావత్ సానుకూలంగా స్పందించారని మంత్రి ఉత్తమ్ తెలిపారు. సీఎం రేవంత్ సమక్షంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014 నుంచి ఏ ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలేదని కేంద్ర మంత్రి గుర్తు చేశారని చెప్పారు. అయితే, ఇతర పథకాల కింద 60 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ భేటీలో కాళేశ్వరం గురించిన ప్రస్తావన రాలేదని ఉత్తమ్ మీడియాకు చెప్పారు.

సీఎం అయ్యాక తొలిసారి షా వద్దకు రేవంత్

తెలంగాణకుఅదనంగా ఐపీఎస్‌లను కేటాయించాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షాను సీఎం రేవంత్ కోరారు. రాష్ట్ర విభజన సమయంలో 76 మంది ఐపీఎసలను మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లాల విభజన రీత్యా, వివిధ శాఖల పర్యవేక్షణకు 29 మంది అదనపు ఐపీఎసలను ఇవ్వాలని షాను కోరారు. కాగా, కొత్త బ్యాచ్ నుంచి ఈ మేరకు కేటాయిస్తామని షా హామీ ఇచ్చారు. నార్త్ బ్లాక్‌లోని షా కార్యాలయానికి వెళ్లిన రేవంత్.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఆయనతో సమావేశమయ్యారు. పునర్విభజన చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో పేర్కొన్న సంస్థల విభజనను పూర్తి చేయాలని, పదో షెడ్యూల్ పరిధిలోని సంస్థల వివాదాన్ని పరిష్కరించాలని, ఢిల్లీలోని ఉమ్మడి ఏపీ భవన్ విభజనను సాఫీగా పూర్తి చేయాలని, చట్టంలో పేర్కొనకుండా ఉన్న సంస్థలను ఏపీ క్లెయిమ్ చేసుకుంటుండడంపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. యాంటీ నార్కొటిక్స్ బ్యూరో బలోపేతానికి రూ.88 కోట్లు, సైబర్ సెక్యూరిటీ బ్యూరో బలోపేతానికి రూ.90 కోట్లు అదనంగా కేటాయించాలని కోరారు. రాజ్‌భవన్, హైకోర్టు, లోకాయుక్త, ఎస్‌హెచ్‌ఆర్సీ భవనాలను వినియోగించుకున్నందున రూ.408 కోట్లు ఏపీ నుంచి ఇప్పించాలని రేవంత్ కోరారు. కాగా, సీఎం తొలుత ఏఐసీసీ కార్యాలయంలో పార్టీ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రులను కలిశారు.

సవరించిన మెట్రో ప్రతిపాదనలు ఆమోదించండి

తాము సవరించిన హైదరాబాద్ మెట్రో రెండో దశ ప్రతిపాదనలను ఆమోదించాలని కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ మంత్రి హర్దీపసింగ్ పురీని సీఎం రేవంత్ కోరారు. సంయుక్తంగా చేపట్టే విషయాన్ని పరిగణించాలని విన్నవించారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని.. కేంద్రం సహకారం అవసరమని వివరించారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించామని.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద వాటిని ఇచ్చేందుకు అనుమతివ్వాలన్నారు. గృహ నిర్మాణానికి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కాగా, కేసీఆర్ పాలనలో టీఎసపీఎస్సీ పూర్తిగా విఫలమైందని, పేపర్ లీకులతో భ్రష్టుపట్టిందని ఉత్తమ్ మండిపడ్డారు. పటిష్ఠంగా తీర్చిదిద్దేందుకు శుక్రవారం యూపీఎసీ చైర్మన్‌తో సీఎంతో కలిసి సమావేశం కానున్నట్లు చెప్పారు. సీఎం వెంట సీఎస్ శాంతికుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి, ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర పట్టణాభివృద్ధి, పురపాలక వ్యవహారాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ సి.మురళీధర్ ఢిల్లీ వచ్చారు.

# మళ్లీ జడలువిప్పుతున్న కరోనా..!

అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెప్పారు. తాజాగా వేరియంట్ సోకిన వారిలో రెండు కొత్త లక్షణాలు కనిపిస్తున్నాయని గుర్తించారు. ఈ లక్షణాలు చాలా తీవ్రమైన దుష్ప్రభావాలను కలిగిస్తాయని యూకే పరిశోధకులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు వెలుగుచూసిన నివేదికల్లో జేఎన్.1 వేరియంట్ సోకిన చాలా వ్యక్తుల్లో ఒమిక్రాన్ వేరియంట్‌లో మాదిరిగానే లక్షణాలున్నట్లుగా చెప్పారు.

రెండు కొత్త లక్షణాలు ఏంటంటే..!
యూకే ఆఫీస్ ఆఫ్ నేషనల్ స్టాటిస్టిక్స్ ప్రకారం.. రెండు కొత్త లక్షణాల్లో నిద్రలో ఇబ్బంది, ఆందోళన సమస్యలను గుర్తించారు. ఈ రెండు లక్షణాల్లో ముక్కు కారటం, దగ్గు, తలనొప్పి, అలసట, జ్వరం, శరీర నొప్పులు, ఇతర లక్షణాలు సైతం ఉండవచ్చన్నారు. లక్షణాల గురించి తెలుసుకోవడంతో పాటు ఇన్ఫెక్షన్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యమని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. కరోనా సోకిన వారిలో ముక్కుకారటం 31.1శాతం ఉంటుంది. దగ్గుకు 22.9శాతం, తలనొప్పి (20.1 శాతం), అలసట (19.6 శాతం), కండరాల నొప్పి (15.8 శాతం) సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. గొంతునొప్పి (13.2 శాతం), నిద్రపోవడంలో ఇబ్బంది (10.8 శాతం), ఆందోళన (10.5 శాతం) ప్రముఖంగా కనిపిస్తాయన్నారు. నిద్రలో ఇబ్బంది, ఆందోళనతో దీర్ఘకాలిక ఆరోగ్య దుష్ప్రభావాలుంటాయని, జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారు..
యూకే ఆరోగ్య నిపుణులు.. జేఎన్.1 వేరియంట్ చాలా సందర్భాల్లో తేలికపాటి లక్షణాలు ఉన్నప్పటికీ.. ప్రమాదం 10శాతం కంటే తక్కువగానే ఉంటుంది. మొత్తం మరణాల రేటు 2శాతం కంటే తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. చాలామంది రోగులు ఇంట్లోనే కోలుకుంటున్నారన్నారు. కొత్త వేరియంట్ ఇన్ఫెక్షన్ రేటు అధికంగా ఉన్నా.. తీవ్రమైన సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా లేదన్నారు. అయినప్పటికీ ఇన్ఫెక్షన్ వేగంగా విస్తరిస్తే.. సరైన సమయంలో నియంత్రించకపోతే రాబోయే నెలల్లో కొత్త వేరియంట్ పుట్టుకువచ్చే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇప్పటికే జేఎన్.1 వేరియంట్ ఇన్‌ఫెక్టివిటీ రేటు ఎక్కువగా ఉందని రుజువైందని ఆరోగ్య సంస్థలు పేర్కొంటున్నాయి. గత నెలల్లో కొత్త కేసులు 52శాతం పెరిగినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. వైరస్ స్పైక్ ప్రోటీన్‌లో అదనపు మ్యుటేషన్ (%లా455లా%) కలిగి ఉందని, జేఎన్1 వేరియంట్ అధిక ట్రాన్స్‌మిసిబిలిటీని కలిగి ఉంటుందని నిపుణులు తెలిపారు. ప్రజలందరూ మాస్కులు ధరించాలని, తరచుగా చేతులు కడుక్కోవాలని.. వైరస్ సోకుండా ఉండేందుకు సభలు, సమావేశాలకు దూరంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. కరోనా ఏమాత్రం తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరిస్తున్నారు.

# సర్కారు చేతికి ధరణి!

**హైదరాబాద్, జనవరి 4(అక్షరం న్యూస్):**
ధరణిపై మరో కీలక నిర్ణయం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ధరణి రికార్డులను ఒక ప్రైవేటు సంస్థ నిర్వహిస్తుండగా, ఆ బాధ్యతలను ప్రభుత్వమే చేపట్టేందుకు కసరత్తు మొదలైంది. ధరణిలో 83 లక్షలకుపైగా వ్యవసాయ ఖాతాలు ఉన్నాయి. వీటితో పాటు నిషేధిత భూముల వివరాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన భూములు సమాచారం ధరణి పోర్టల్‌లో నిక్షిప్తమై ఉంది. ప్రస్తుతం ధరణి నిర్వహణ బాధ్యతలను టెర్రాసిస్ అనే ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోంది. ఆ సంస్థను తప్పించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఎన్ఐసీ (నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్), టీఎసటీఎస్ (తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్), సీజీజీ (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్)లలో ఏదో ఒక దానికి ధరణి నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సర్కారు భావిస్తున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి ఇటీవలే ఆయా సంస్థలను అధికారులు సంప్రదించినట్లు సమాచారం. వాస్తవానికి 2018లో భూరికార్డుల ప్రక్షాళన సమయంలోనే ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎల్ఆర్ఎంఎస)కు సాఫ్ట్ వేర్ డిజైన్, డెవల్‌పమెంట్, ఇంప్లిమెంటేషన్ కోసం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ కంపెనీల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)ను ఆహ్వానించింది. ఇందులో ఐఎల్ఎఫ్ఎస్ అనే కంపెనీ ఈ ప్రాజెక్టును దక్కించుకుని ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకుంది. ఆ తర్వాత ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐఎల్ఆర్ఎంఎస్) పేరును బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 నవంబరు 2న ధరణి పోర్టల్‌గా మార్చింది.

ఈ ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న ఐఎల్ఎఫ్ఎస్.. తమ కంపెనీకి చెందిన మెజారిటీ షేర్లను సింగపూర్‌కు చెందిన ఓ కంపెనీకి విక్రయించింది. ఆ షేర్లను కొనుగోలు చేసిన కంపెనీ టెర్రాసిసగా పేరు మార్చుకొని ధరణి నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. అప్పటి నుంచి ఈ పోర్టల్ ద్వారానే భూములకు యాజమాన్యం హక్కులు కల్పించే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ సంస్థ నిర్వహణ బాధ్యతల కాంట్రాక్ట్ (ఒప్పందం) గత ఏడాది సెప్టెంబరులో ముగిసినా.. మళ్లీ అదే సంస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. అయితే, కోట్ల విలువ చేసే భూముల వివరాలు విదేశానికి చెందిన ప్రైవేట్ సంస్థ చేతిలో ఉండడం అంత మంచిది కాదన్న అభిప్రాయంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఈమేరకు ధరణి నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వ సంస్థలకే అప్పగించాలని భావిస్తోంది. అలాగైతేనే.. ప్రభుత్వ, ప్రైవేట్ భూరికార్డులు, రైతుల వివరాలు, ఇతర సమాచారం భద్రంగా ఉంటుందని, ఎలాంటి అక్రమాలకు తావుండదని అంచనా వేస్తోంది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా ధరణి ద్వారా జరిగే భూ క్రయవిక్రయాలు మినహా, మరే ఇతర కార్యకలాపాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. 33 రకాల టెక్నికల్ మ్యాడ్యుల్స్ కింద వచ్చే దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పూర్తిగా ఆపేసింది. ఈ నేపథ్యంలోనే ధరణి పేరును భూమాతగా మార్చి, ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనసాగించాలని కాంగ్రెస్ సర్కార్ యోచిస్తోంది.




# కాంగ్రెస్ కండువా కప్పుకున్న వైఎస్ షర్మిల

రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటం తన తండ్రి కల అన్నారు. రాహుల్ జోడో యాత్ర వల్ల కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిందని చెప్పారు. జోడో యాత్ర ప్రజలతోపాటు తనలో కూడా విశ్వాసాన్ని నింపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తెలంగాణలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఎన్నికల్లో పోటీ చేయలేదని స్పష్టం చేశారు.

రాజకీయ మనుగడ కోసమే..
షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంపై అధికార వైఎస్సార్సీపీ నాయకులు పలు రకాలుగా స్పందించారు. వైఎస్ చనిపోయిన తర్వాత వైఎస్ జగన్‌పై కేసులు పెట్టిన పార్టీ కాంగ్రెస్ అని ఎమ్మెల్యే కొడాలి నాని విమర్శించారు. రాజకీయ మనుగడ కోసమే షర్మిల కాంగ్రెస్‌లో, ఎన్టీఆర్ కూతురు పురందేశ్వరీ టీడీపీని వదిలి బీజేపీలో చేరారని గుర్తుచేశారు.

# విద్యుత్తు వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచండి

**హైదరాబాద్, జనవరి 4(అక్షరం న్యూస్):**
ప్రజల అవసరాలకు తగినట్టుగా విద్యుదుత్పత్తి చేయడంతోపాటు సరఫరా, పంపిణీ వ్యవస్థల సామర్థ్యాన్ని పెంచేందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను విద్యుత్తుశాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. గురువారం సచివాలయంలో ఇంధనశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ రిజ్వీ, ట్రాన్స్‌కో జేఎండీ శ్రీనివాసరావు, ఇతర అధికారుతో విద్యుత్తుపై మంత్రి సమీక్షించారు. సెంట్రల్ ఎ లక్ట్రిసిటీ అథారిటీ అంచనా ల ప్రకారం 2031-32 నా టికి పెరగనున్న రాష్ట్ర విద్యు త్తు అవసరాలను పరిగణలోకి తీసుకుని ఆయా వ్యవస్థల సామర్థ్యం పెంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ఎన్టీపీసీ ఫేజ్-2లో 2400 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని, జైపూర్ థర్మల్ పవర్‌స్టేషన్‌లో అదనంగా 800 మెగావాట్ల (మూడో యూనిట్) ప్లాంట్ నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర విభజన హామీ మేరకు ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 4 వేల మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా తొలి విడతలో 1600 మెగావాట్ల ప్లాంట్‌ను నిర్మిస్తున్నట్టు అధికారులు డిప్యూటీ సీఎంకు తెలిపారు. మంత్రి భట్టి గురువారం ఎస్‌పీడీసీఎల్ కార్యాలయా న్ని సందర్శించారు. ఆ సంస్థ సీఎండీ ఫారూ ఖీ, డైరెక్టర్లు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. విద్యుత్తు అకౌంట్స్ ఆఫీసర్ల అసోసియేషన్ (వీఏవోఏటీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీ అంజయ్య ఆధర్యంలో ప్రతినిధుల బృందం గురువారం సచివాలయంలో మంత్రిని భట్టిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువాకప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వీఏవోఏటీ వైస్ ప్రెసిడెంట్ నాజర్ షరీఫ్, జాయింట్ సెక్రటరీలు వీ పరమేశ్, జే స్వామి, ఎస్‌పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ కే వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు

# గుడ్‌న్యూస్..!

**హైదరాబాద్, జనవరి 4(అక్షరం న్యూస్):**
తెలంగాణ కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్. కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ఉన్న అడ్డంకి తొలగిపోయింది. అయితే, అభ్యర్థులకు గతంలో నాలుగు మార్కులు కలపాలని సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను.. హైకోర్టు డివిజన్ బెంచ్ గురువారం కొట్టివేసింది. నాలుగు వారాల్లో నియామక ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది ధర్మాసనం ఆదేశించగా.. 15,640 పోస్టుల భర్తీకి మార్గం సుగమమైంది.
తెలంగాణలో సివిల్, ఏఆర్ తదితర 16,604 పోస్టుల కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసి.. అర్హత పరీక్షలు నిర్వహించింది. ఇందులో 15,640 మంది అభ్యర్థులను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. 2023 ఏప్రిల్ 30న కానిస్టేబుల్ తుది రాత పరీక్షలను నిర్వహించిన పోలీస్ నియామక బోర్డు.. ఫలితాలను అక్టోబర్ 4న విడుదల చేసింది.

అయితే, రాత పరీక్షలు నాలుగు ప్రశ్నలు వచ్చాయని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సింగిల్ జడ్జి ధర్మాసనం నియామకాలపై స్టే విధించింది. నాలుగు మార్కులు కలపాలని ఆదేశించింది. దీంతో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తూ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ జరిపిన బెంచ్.. ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన మెగాస్టార్ చిరంజీవి



హైదరాబాద్: తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని గురువారం రాత్రి ప్రజాభవన్‌లో ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖ మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కాశ్మీర్ నుంచి తెప్పించిన శాలువాతో చిరంజీవి సత్కరించారు. చిరంజీవి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి భట్టి విక్రమార్క సత్కారం చేశారు. డిప్యూటీ సీఎం వెంట ఆయన సతీమణి మల్లు నందిని విక్రమార్క, కుమారుడు సూర్య విక్రమాదిత్య ఉన్నారు.

# చిత్తశుద్ధి ఉంటే దరఖాస్తులెందుకు?

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 4(అక్షరం న్యూస్):**
ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దరఖాస్తులు అవసరం లేకుండానే ఆరు గ్యారెంటీలు అమలు చేయవచ్చని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. దరఖాస్తుల విషయంలో పూర్తిగా రాజకీయమే కనిపిస్తున్నదని విమర్శించారు. కాలయాపన చేయడమే ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తున్నదని పేర్కొన్నారు. రేషన్‌కార్డులు, ఉద్యమకారులు జైలుకు వెళ్లిన వివరాలన్నీ ప్రభుత్వం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు.
దరఖాస్తుల పేరుతో ప్రజలను అనవసరంగా కార్యాలయాల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ, జైళ్ల చుట్టూ తిప్పుతున్నారని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇస్తామన్న రూ.2500 దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి ఇస్తారా? లేదంటే అందరికీ ఇస్తారా?అన్న విషయంలో స్పష్ట త లేదని విమర్శించారు. 22న అయోధ్య శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ మహోత్సవాన్ని అన్ని ఆలయాల్లోనూ లైవ్‌లో వీక్షించే ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. 14 నుంచి 22వ తేదీ వరకు దేశంలోని పుణ్యస్థలాలు, దేవాలయాల ప్రాంగణాల్లో స్వచ్ఛత అభియాన్ నిర్వహించనున్నట్టు చెప్పారు. 22న ఇంటింటా ముగ్గులు, పచ్చతోరణాలతో అలంకరించడంతో పాటు 5 శ్రీరామజ్యోతులను వెలిగించాలని కిషన్‌రెడ్డి కోరారు.

# ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా తొలి మెట్టు కార్యక్రమం అమలు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-విద్యార్థుల విద్యా ప్రమాణాలపై వాస్తవిక నివేదికలను సమర్పించాలి
-పెద్దపల్లి మండలం అప్పన్నపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పాఠశాల సముదాయ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -04 అక్షరం న్యూస్**

పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెరిగేలా తొలిమెట్టు కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో పర్యటించి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక స్థాయి పాఠశాలల సముదాయ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రైమరీ టీచర్స్ కాంప్లెక్స్ మీటింగ్ లో ఉపాధ్యాయులు ప్రదర్శించిన టి.ఎల్.ఎం. ద్వారా విద్యా భోధనను జిల్లా కలెక్టర్ పరిశీలించారు .అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థుల విద్యా ప్రమాణాలు దృఢంగా నెలకొల్పేందుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని, ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల కొంతమంది ప్రజలకు ఉన్న అపోహలు తొలగించే దిశగా మన పాఠశాలలు మంచి ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెరిగే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయుల కృషి వల్లే తొలిమెట్టు సక్సెస్ అవుతుందని, మనమంతా మన ఆత్మ సాక్షిగా, పట్టుదలతో పనిచేస్తే మన పాఠశాల స్థాయి మరింత ఉన్నతంగా మారుతుందని, తద్వారా రాబోయేతరం నాణ్యమైన సమాజాన్ని నిర్మిస్తుందని అన్నారు.ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పంచసూత్రాలైన ఐదు అంశాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను సంప్రదించాలని, సరైన కారణాలు తెలుసుకొని విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చూడాలని సూచించారు.విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి విద్యార్థుల యొక్క వాస్తవిక సామర్థ్యాల ఆధారంగా బోధన చెయ్యాలని, ఉపాధ్యాయుల హాజరుపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి ఉపాధ్యాయుడు టిఎల్ఎం ప్రణాళిక రూపొందించుకొని దాని ఆధారంగా విద్య బోధన చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న స్థితిగతులు, ఉపాధ్యాయులు చేస్తున్న కృషి, కల్పించబడ్డ వసతులు, అలాగే మన విద్యార్థులు సాధించిన ఫలితాలు అందరికి తెలిసేలా ముఖ్యంగా తల్లిదండ్రులకు తెలిసేలాగా చేయాలని అన్నారు.తరగతి గదిలో జరిగే బోధన విధానాన్ని విద్యార్థులు చేసే కృత్యాలనుతల్లిదండ్రులకు వాట్సప్ గ్రూపుల ద్వారా పంపించాలని తెలిపారు. ప్రతి మూడో శనివారం జరిగే పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో పిల్లల యొక్క యాక్టివిటీస్ ని తల్లిదండ్రులకు తెలియజేసినప్పుడు పాఠశాలపై నమ్మకం కలుగుతుందని సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల విద్యా ప్రమాణాలపై బేస్ లైన్ పరీక్ష నిర్వహించి, వాస్తవిక నివేదికలను సమర్పించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూరినల్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేందర్, పాఠశాల ప్రధానఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం , సిఆర్పీలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఓబీ ప్రైవేట్ కంపెనీల దిష్టి బొమ్మ దహనం.

**ఇతర రాష్ట్రాల నుండి కాదు ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు ఓబీ కంపెనీలలో ఉపాధి కల్పించాలి.**
**సాక్షాత్తు సింగరేణి డైరక్టర్ (పా) స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశాలు జారి చేసిన పట్టించుకోని సింగరేణి అధికారులు,ఓబీ కంపెనీల యాజమాన్యాలు.**
**ఓసిపిల ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు 80% ఉద్యోగ అవకాశాలు కల్పించకపోతే ఉద్యమాలు తప్పవు.**
**మద్దెల దినేష్.**





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 4/అక్షరం న్యూస్:**

రామగుండం రీజియన్ పరిధిలోని సింగరేణి సంస్థ ద్వారా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ (ఓసిపి)లు నిర్వహిస్తున్న తరుణంలో వాటికి అనుబందంగా నడుస్తున్న ఓబీ కంపెనీలలో స్థానిక,ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు 80% ఉద్యోగాల అవకాశాలు కల్పించాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం రోజున గోదావరిఖని లోని 5వ ఇంక్లైన్ సెంటర్ సింగరేణి కార్మికుడి విగ్రహం వద్ద ఓబీ కంపెనీల దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందని మద్దెల దినేష్ పేర్కొన్నారు. అనంతరం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకొని నూతన ఓపెన్ కాస్టు ప్రారంభిస్తూ వాటికి అనుబంధంగా ఓబీ వెలికితీత కొరకు పెద్ద పెద్ద ప్రైవేట్ ఓబీ కంపెనీలు టెండర్ల ద్వారా దక్కించుకొని అందులో పనిచేయడానికి (మ్యాన్ పవర్)80% మందిని ఇతర రాష్ట్రాల నుండి ప్రైవేట్ కంపెనీల యాజమాన్యాలు వర్కర్లను తెచ్చుకొని పనిచేయించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నా రని స్థానిక ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులను విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రామగుండం రీజియన్ లోని 1,2,3 లలో సింగరేణి సంస్థ ద్వారా నడుస్తున్న ఓసిపి-1,2,3,5 లకు అనుబంధంగా ప్రైవేట్ ఓబీ కంపనిలు అర్ వి అర్, పిసి పటేల్, సుషి, సిఫైవ్, హెచ్ డి ఇంకా ఇతర సంస్థల యజామాన్యలు స్థానిక నిరుద్యోగులను వారి కంపెనీ లలో 80% తీసుకోవాల్సింది పోయి ఇతర రాష్ట్రాల నుండి క్యాంప్ పేరిట వర్కర్లను తెచ్చుకొని ఈ ప్రాంత నిరుద్యోగుల పొట్ట కొడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ద్వారా సింగరేణి సిఎండి/డైరెక్టర్ (పా), సిఎం,గత పదిరోజుల క్రిందట ఓక లేఖ ద్వారా విన్నవిస్తే దానికి స్పందించి స్థానికులకు ప్రభావిత ప్రాంతాల వారికి 80% ఉద్యోగాలు కల్పించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు, కానీ ఇప్పటి వరకు కూడా దానిని అమలు చేయడం లేదని వివిధ ఏరియాలలోనీ జెనరల్ మనేజర్లు కానీ, ఓబీ సంస్థల యాజమాన్యాలు కానీ సింగరేణి.యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ పై ఎలాంటి సమీక్ష లేకపోవడం బాధాకరం అని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓబీ కంపెనీలలో పనిచేస్తున్న ప్రైవేట్ కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని, వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని,వారికి కనీస సౌకర్యాలు, పని ముట్లు ఇవ్వరని, కార్మికులను శ్రమ దోపిడీ చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నా రని,మూడు సంవత్సరాలు ఒకసారి టెండర్ల వేస్తున్న మరల అవే కంపెనీలు టెండర్లు దక్కించుకొని సింగరేణి యాజమన్యంతో కొంత మంది అధికారులతో కూమ్మక్కై ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ అవినీతికి పాల్పడుతు సంస్థను మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో సింగరేణి నూతన సిఎండి ని కలిసి ఓసిపిల ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగులకు 80% ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతమన్నారు.అదే విధంగా ఓసిపి లకు అనుబందంగా ఉన్న ప్రైవేట్ ఓబీ కంపెనీల ముందు ఇక నుండి స్థానిక నిరుద్యోగులకు అవకాశం కల్పించెంత వరకు పోరాటాలు అగవని దినేష్ హెచ్చరించారు.ఒకవైపు ఓసిపి ల బ్లాస్టింగ్ల ద్వారా ఇండ్లు మొత్తం బిటలు పారుతున్నయని, దుమ్ము ధూళి పొగ కొత్త రాగాలు వస్తున్నాయని, పెలుళ్లతో రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు భూకంపాలను తలపిస్తున్నయని విమర్శించారు.ఇంకా ఈ కార్యక్రమంలో రేనికుంట్ల నరేంద్ర,ఎం.శ్రీనివాస్ ,పి.అనిల్ కుమార్, నజీర్, సాయి,శంకర్, రామ్, కిరణ్ వాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పరిపాలనా కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.

**6 గ్యారంటీలో దరఖాస్తుల స్వీకరణ.**
**ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకే అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించాం.**
**ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్.**






**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి జనవరి 4 అక్షరం న్యూస్:-**

ప్రజా పరిపాలన ప్రారంభ కార్యక్రమంలోఏర్పాటుచేసిన సభలో భాగంగా గురువారం కాంగ్రెస్ పార్టీమేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే కార్యక్రమంలో భాగంగా నేడు ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా అభయ హస్తం పథకం కింద 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి, గృహలక్ష్మి,గృహజ్యోతి, చేయూత సంక్షేమ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణను 14వ డివిజన్ విర్లపల్లి,46వ డివిజన్ కాకతీయ నగర్ గోదావరిఖని లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రారంభించారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ గడిచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలంతా భారీ మెజారిటీతో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించిన సందర్భంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందాలనదే కాంగ్రెస్ పార్టీ సంకల్పమని ప్రతి హామీని నెరవేర్చే సందర్భంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని నాశాయ శక్తుల నిరుపేద కుటుంబాలకు సంక్షేమ పథకం అందే విధంగా పనిచేస్తానని అంతేగాకుండా ఎవరైనా దళారులు లబ్ధిదారులతో పథకాలను అందే విధంగా ప్రలోభాల కు గురి చేసినట్లయితే వెంటనే నాకు గానీ సంబంధిత పోలీసు అధికారులకు గానీ సమాచారం ఇచ్చినట్లయి తే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని నిరుపేద ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు గురికావద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ,రామగుండం కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్,కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్,కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,కార్పొరేటర్ పాత పెల్లి లక్ష్మీ, కార్పొరేటర్ సన,కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పరాపు శ్రీనివాస్ ,కొక్కెర శ్రీనివాస్,కార్పొరేషన్ కమిషనర్ నాగేశ్వరరావు,మాజీ కార్పొరేటర్ రాజీ రెడ్డి పట్టణ అధ్యక్షులు అసిఫ్ పాషా,యూత్ కాంగ్రెస్ నజీంఉద్దీన్ ,కొత్తపల్లి సతీష్,రాజు ,కుమార ,సంపత్ బ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి డాడ్జ్ బాల్ పోటీలకు ఎంపికైన గాయత్రి విద్యార్థులు

**పెద్దపల్లి టౌన్ జనవరి 04 అక్షరం న్యూస్**

ఇటీవల గోదావరిఖనిలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి డాడ్జ్ బాల్ పోటీల్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 8 వ తరగతి విద్యార్థులు బండి సాత్విక్ ఎండి ఇమ్రాన్ లు అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజేతలకు స్థానిక ఎమ్మెల్యే విజయరమణరావు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి పాఠశాల పేరును మన రాష్ట్ర ఖ్యాతిని పెంచాలని ఆశించారు అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ పిఇటి లు స్రవంతి నవీన్ పాల్గొన్నారు




# అర్హులందరికీ సంక్షేమ పథకాలు




**సూర్యాపేట/నేరేడుచర్ల/జనవరి 04(అక్షరం న్యూస్):-**

ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారికి ఐదు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తారని కౌన్సిలర్ నూకల సుగుణ అన్నారు.నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో 13 వార్డులలో, ప్రజాపాలన అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని అభయహస్తం గ్యారంటీల దరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత అధికారులకు ఇచ్చి ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,మేనేజర్ అశోక్ రెడ్డి ,కౌన్సిలర్స్,షేక్ భాష, కుంకు సులోచన ,మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు,మాజీ ఉప సర్పంచ్ కుంకు శ్రీను,తునికపాటి మల్ల చారి, బత్రోతు సతీష్,వార్డు ఆఫీసర్, ఆర్.పిలు,తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి.





**హనుమకొండ/ పరకాల/ జనవరి 04,అక్షరం న్యూస్.**

పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి కుమారుడు యశ్వంత్ సాయి రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలో అంబేద్కర్ సెంటర్ చింతల్ గ్రౌండ్ లో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కూరాకుల భారతి అంతర్జాతీయ క్రీడాకారిణి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోలాహలం మధ్య నాగారం గ్రామ సర్పంచ్ కట్కూరి స్రవంతి -పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి యశ్వంత్ రెడ్డి కేక్ కట్ చేసి ఆశీర్వదించారు. మొదటిగా బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిసి చేనేత సెల్ హన్మకొండ జిల్లా చైర్మన్ దాసరి బిక్షపతి , గీసుకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మనపెల్లి శ్రీనివాస్ , నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని ,రాయపర్తి ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గాదె శంకరయ్య ,పరకాల కౌన్సిలర్ పంచగిరి జయమ్మ , వెల్లంపల్లి మాజీ సర్పంచ్ నలుబాల కిష్టయ్య కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకుల నిర్లక్ష్యానికి గురైన పరకాలను అభివృద్ధి పరచాలి.

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చిన బిజెపి నాయకులు.**



**హనుమకొండ/ పరకాల/ జనవరి 04,అక్షరం న్యూస్.**


ఉద్యమ పురిటిగడ్డ పరకాల ఎప్పటినుండో తాలూకా నుండి ఒక చరిత్ర కలిగిన పరకాలను గత పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యని గురిచేయడంతో నేడు ఒక కు గ్రామంగా మారిందని , నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి పరకాల మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి మాట్లాడుతూ గత పాలకులు పరకాలను అన్ని రకాల అభివృద్ధికి అడ్డుపడ్డారని మీరు నర్సంపేట అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత ఉందని అలాంటి వ్యక్తి పరకాల రావడం చాలా సంతోషమని పరకాలను కూడా అన్ని రకాల అభివృద్ధి పరచాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తి చేసి పరకాల ప్రజల ఆకాంక్షల నెరవేర్చాలని కోరారు. ఉద్యమ వీరుల పొరుగడ్డ పరకాలను అమరవీరుల జిల్లా చేసేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపక్షాల సహాయ సహకారాలతోని పరకాలను తమ వంతుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమములో రాష్ట్ర నాయకులు దేవునోరి మెగనాథ్ ,మేకల రాజావీర్, పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ,కౌన్సిల ర్ కొలనుపాక బద్రయ్యా ,బెజ్జెంకి పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ నియంత్రణ చర్యలు పాటించండి

**- ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మ**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జనవరి 04 అక్షరం న్యూస్:**

దేశం లో మళ్ళీ కరోనా కేసులు పెరుగుతున్నాయి కావున అందరు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ అన్నారు.గురువారము అడ్రియాల లాంగ్ వాల్ గని ఆవరణలో కోవిడ్ పై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ దేశంలో మళ్ళీ కరోనా కేసులు పెరుతున్నాయి, కాబట్టి అందరుకూడా స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలని, చేతులను శుభ్రముగా కడుకోవడం,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, మాస్కు లు ధరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ ఎం కే. జనార్దన్, సీనియర్ పర్సనల్ అధికారి ఎల్.రవిచంద్ర లతో పాటు ఉద్యోగులు పాలుగొన్నారు.





# పేద ప్రజల కోసమే ఆరు గ్యారెంటీల పథకం

### -ప్రజల చిరునవ్వు కోసమే ప్రజాపాలన
### -కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల ప్రభుత్వం
### -రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క


**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జనవరి 04 అక్షరం న్యూస్:**

పేద ప్రజల కోసమే ఆరు గ్యారెంటీ ల పథకం రూపొందించడం జరిగిందని ప్రజల చిరునవ్వు కోసం ప్రజా పాలన అని రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. గురువార ఐటీ,పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని అధివారంపేట్,ముస్త్యాల గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాని ఆర్డిఓ హనుమాన్ నాయక్, ఎంపీడీవో ఇనుముల రమేష్, ఎమ్మార్వో రామచంద్ర రావు,స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్,డీల్పిఓ రాంబాబు ,సర్పంచులు మైదం కుమార్ ,రామగిరి లావణ్య నాగరాజు లతో కలిసి ప్రారంభించిన ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్. అంతరం వారు మాట్లాడుతూ ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారెంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని అన్నారు. ఆనాడు మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా నేడు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీలను రూపొందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల చిరునవ్వు కోసమే ప్రజాపాలన అభయహస్తం,ఆరు గ్యారంటీల పథకం రూపొందించింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ కటం భాస్కర్,ఏ.ఈ రవికుమార్, ఏ.ఓ



మోహన్,ఎంపీటీసీ లు మెడగొని ఉమ రాజయ్య,మాజీ జడ్పీటీసీ మైదం భారతి వరప్రసాద్,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యులు, చింతల శ్రీనివాస్ రెడ్డి, మైదం బుచ్చయ్య, మాజీ సర్పంచ్ వేపచెట్టు రాజేశం,కరెంట్ ఏ.ఈ, ఏ పీఎం స్వరూప రాణి, అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆ గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డు సమస్యలపై ఎమ్మెల్యే రేవూరికి వినతిపత్రం ఇచ్చిన కౌన్సిలర్ పూర్ణ చారి.



**హనుమకొండ/ పరకాల/ జనవరి 04,అక్షరం న్యూస్.**

పరకాల మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి గురువారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి దామర చెరువు వలన 9వ వార్డుకు ఏర్పడుతున్న సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ పూర్ణ చారి మాట్లాడుతూ వర్షాకాలంలో దామెర చెరువు మత్తడి నుండి వచ్చే కాల్వ నీరు వలన కాలనీ వాసుల రాకపోకలు స్తంభించిన సందర్భాలు అనేకంగా ఉన్నాయని, రోజుల తరబడి ఇళ్ల నుంచి బయటకు రాలేక కాలనీవాసులు అష్టకష్టాలు పడ్డారు. చివరకు గత సంవత్సరం అప్పటి ప్రభుత్వం నుండి కాల్వ నిర్మాణ పనులకు మా కాలనీ వాసుల సహకారంతో రూ. 13 కోట్లు మంజూరు చేయించుకున్నాము. ఆ పనులు చేపట్టి మధ్యలోనే ఆపివేయడం వల్ల నత్తనడకన ముగిశాయి. కాలనీ వాసుల అభిప్రాయాలను సేకరించకుండా ప్రధాన రోడ్డు లో నుండి కాలనీకి వెళ్లే పోయే దారిలోని కాల్వపై బ్రిడ్జిని చాలా ఎత్తుగా నిర్మాణం చేశారు. ఎత్తుగా ఉండటం వల్ల రాబోయే రోజుల్లో కాలనీ ప్రజలు ఇబ్బందులు పడాల్సిందే. ఇప్పుడు కూడా ఇబ్బందులు పడుతున్నందున తమరు స్వయంగా బ్రిడ్జిని పరిశీలనచేసి ప్రజలకు అనుగుణంగా అధికారులకు ఆదేశాలిచ్చి ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా బ్రిడ్జి నిర్మాణ పనులు తిరిగి చేయించాల్సిందిగా వినతి పత్రం ఇచ్చారు దీనిపై పరకాల ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పనులను పరిశీలిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఉన్నారు.

## మల్లిక మిర్చి రైతు క్షేత్ర ప్రదర్శన.




**హనుమకొండ/ పరకాల/ జనవరి 04,అక్షరం న్యూస్.**


కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగళూరు కంపెనీ వారి హైబ్రిడ్ తేజ రకము మిర్చి తోటను రైతు క్షేత్ర ప్రదర్శన గా పెట్టడం జరిగింది. దాదాపు 250 మంది రైతులు రావడం జరిగింది రైతు దోమటి నరేష్ వంగపల్లి ఇతను మాట్లాడుతూ మల్లిక విత్తనం పెట్టుకోవడం వలన క్రింది నుండి సైడ్ కొమ్మలు చాలా పొడవుగా వచ్చి క్రింది నుండి కాపు కాసిందని కాయ సైజు కూడా క్రింద నుండి మీది కొస వరకు ఒకే రకంగా ఉన్నదని చిక్కటి క్రాప్ ఉన్నదని ఫస్ట్ కాపు సెకండ్ కాపు కోసి మూడవ క్రాపుకు వచ్చిందని 30 నుండి 35 క్వింటాళ్లు వచ్చే విధంగా ఉన్నదని రైతు ఈ విత్తనాన్ని గత సంవత్సరములో పెట్టినానని గత సంవత్సరం 29.50 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని ఈ విత్తనం రైతులు పెట్టుకోవడం వలన రైతులకు మంచి దిగుబడి వచ్చునని రైతు సంతోషంగా ఉంటాడని రైతులకు తెలిపారు. డిస్ట్రిబ్యూటర్ మణికంఠ ట్రేడర్స్ యాజమాని శ్రీరామ్ రవీందర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా రైతులు మంచి విత్తనం ఎన్నుకోవడం వలన మంచి దిగుబడి పొందవచ్చని రైతులకు తెలియజేసినాడు. ఈ క్షేత్ర ప్రదర్శనకు మరిపెల్లి గూడెం వంగపల్లి, చౌటుప్పర్తి, ముస్త్యాలపల్లి, గోపాలపురం పంగిడిపల్లి, శనిగరం, నడికూడ మడిపల్లి గ్రామాల నుండి దాదాపు 250 మంది రైతులు వచ్చినారు ముఖ్యఅతిథిగా వంగపల్లి ఎంపీటీసీ ఇంజపల్లి రాములు, వార్డు మెంబర్లు రాజేందర్, అంజద్, రఘుపతి తో పాటు కంపెనీ సేల్స్ ఆఫీసర్ అనిల్, తిరుపతి, రాజు, నరేష్, కమలాకర్ రైతులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోగంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు స్పెషల్ డ్రైవ్

**గంజాయి నిల్వ,సరఫరా,అమ్మకాల పై ప్రత్యేక నిఘా.. ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు: సీపీ రామగుండం.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 4/అక్షరం న్యూస్:**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్.,ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.విస్తృతంగా గాలింపు చేపట్టి గంజాయి సరఫరా,నిల్వ,అమ్మకాలు చేసే వారిని పట్టుకోవడం,గంజాయి అనేది రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోకి రాకుండా చేస్తే చాలా వరకు కట్టడి చేసినట్లే అవుతుందని భావించి ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు.ఇప్పటి వరకు గంజాయి స్మగ్లింగ్,రవాణా చేస్తూ పట్టుబడి జైలు నుంచి వచ్చాకా ఇప్పుడేం చేస్తున్నారు? తదితర విషయాలను క్షేత్ర స్థాయిలో విశ్లేషణ చేస్తు ముందస్తు చర్యలలో భాగంగా బైండొవర్ చేయడం,గంజాయి వాడే అడ్డాలు, ప్రాంతాల ను గుర్తించి,గంజాయి సేవించే వారికి కౌన్సిలింగ్ ఇస్తు గంజాయి వాడవద్దని,దానిని ఉపయోగించడం వల్ల కలిగే నష్టాల గురించి వివరిస్తూ అవగాహనా కల్పించడం జరుగుతుంది.గురువారం గోదావరిఖని 1 టౌన్ పరిధిలోని విఠల్ నగర్,తిలక్ నగర్ ప్రాంతాలకు చెందిన ఇద్దరు నిందితుల వద్ద నుండి చిన్న చిన్న ప్యాకెట్ లలో నింపిన 80 గ్రాముల డ్రై గంజాయి ని పట్టుకొని వారిని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ వారికీ వధించినట్లు తెలిపారు.



## అఖిల భారత గాండ్ల కుల వృత్తి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ




**.జ్యోతి నగర్ జనవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర గాండ్ల కుల వృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర 2024 క్యాలెండర్ను రామగుండం నియోజకవర్గం అఖిల గాండ్ల తెలకుల సంఘం అధ్యక్షుడు బొల్లం ఉమాశంకర్, గాండ్ల సంఘం సీనియర్ నాయకుడు లెక్కల శేఖరయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు, గురువారం సాయంత్రం ఎన్ టి పి సి కృష్ణా నగర్ కాలనీ సురేష్ కట్టెగాను గా మిల్లు వద్ద ఆవిష్కరణ జరిగింది, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గాండ్ల కులవృత్తి నూనె ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కం మారుతి మాట్లాడుతూ యాంత్రిక విధానంలో అంతరించిపోయిన గానుగ కుల వృత్తిని ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం నాయకులు జక్కం సత్యనారాయణ జక్కం సురేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## నియమ నిష్టలతో అయ్యప్ప స్వాములు భగవంతుని ప్రతిరూపాలు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ జనవరి 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అయ్యప్ప స్వాములు నియమనిష్టలతో మండల దీక్ష చేపట్టి ఆధ్యాత్మిక భావనతో స్వామివారి దీక్షలో కొనసాగుతున్నారని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ అన్నారు, గురువారం మధ్యాహ్నం గౌతమి నగర్ అయ్యప్ప స్వామి ఆలయంలో మండల దీక్ష చేపట్టిన మాలాధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాల దీక్ష చేపట్టిన భక్తులు ప్రతిరోజు నియమ నిబంధనలతో ఆధ్యాత్మిక భావనతో కొనసాగుతూ సాక్షాత్ భగవత్ స్వరూపులుగా ఉంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి గురు స్వాములు ఆలయ పూజారి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ కు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో బేద్రం సునీత రాజిరెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్‌కు శుభాకాంక్షల వెల్లువ...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 04 (అక్షరం న్యూస్):**

కొత్త సంవత్సరం ను పురస్కరించుకుని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. గురువారం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని స్టేట్ ఛాంబర్ లోజిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి,జిల్లా అదనపు కలెక్టర్ లు ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి, జిల్లా అధికారులుకలెక్టరెట్ అధికారులు,సిబ్బంది పలువురు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు పుష్ప గుచ్చాలు , మొక్కలు అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో అభివృద్ధి పనుల పురోగతి, ప్రజా పరిపాలన గ్రామ, వార్డు సదస్సుల నిర్వహణ పై అధికారులతో చర్చించారు. ప్రజా పాలన సదస్సుల దరఖాస్తు అందజేసేందుకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.




## మానవత్వం చాటుకున్న ఎంపీటీసీ డాక్టర్ సత్యం



భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, జనవరి 4 (అక్షరం న్యూస్):మండల పరిధిలో తోగ్గూడెం గ్రామంలో ఇటీవల బూరిక ముత్తయ్య నిద్రిస్తున్న సమయంలో పూరిల్లు గోడ కూలి కాలుమీద పడడంతో కాలు విరిగి ఆసుపత్రి పాలయ్యాడు. నిరు పేద కుటుంబానికి చెందిన ముత్తయ్య వైద్యం చేపించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడన్న విషయం తెలుసుకున్న స్థానిక ఎంపీటీసీ చింతపంటి సత్యం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు బాధితుడిని పరామర్శించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో స్థానిక పాస్టర్ మైపా యేసెబు, బడే సాగర్, సరోజినీ మరియు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుంది ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.ఈసందర్భంగామాట్లాడుతూప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,ధరఖాస్తు చేసుకునే వారు సంబంధిత పత్రాలను అధికారులకు సమర్పించాలని,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సంజీవరావు, ఎమ్మార్వో శేఖర్,సర్పంచ్ రాందేని రమా కోటయ్య ఉప సర్పంచ్ స్వామి మరియు వార్డు సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి రాజేందర్ కాంగ్రెస్ కార్యకర్తలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు..

**టియుడబ్ల్యూ జే (ఐ జే యు) నేతల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి పొంగులేటి..**
**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..**
**టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం..**
**మంత్రి పొంగులేటి కి కృతజ్ఞతలు**

**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా కు సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రతినిధులు గురువారం సాయంత్రం హైదరాబాదులోకలిసిన సందర్భంలో ఈ విషయాన్ని మంత్రి వెల్లడించారు. ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, జాతీయ కార్యదర్శి వై. నరేంద్రరెడ్డి, టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు విరాక్అలీ, కె.రాంనారాయణ తదితరులు సమాచార శాఖ మంత్రి పొంగులేటి ని కలిసిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రెండు రోజుల క్రితం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని టి యు డబ్ల్యూ జే ఐజెయు జిల్లా నేతలు చేసిన విజ్ఞప్తికి స్పందించిన పొంగులేటి పక్షం రోజులో ఏ.డీ కార్యాలయం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన మూడు రోజులకే కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం జిల్లా కేంద్రంగా ఏ.డి కార్యాలయం ఉండేది. తెలంగాణ విభజన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుతో ఖమ్మం ఏ.డి కార్యాలయం సూర్యాపేట జిల్లాకు తరలి వెళ్ళిన విషయం తెలిసిందే.ఏ.డి ఆఫీస్ మంజూరుతో జిల్లా కు అదనంగా రెండు ఏపీఆర్ఓ పోస్టులు, మూడు పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక టైపిస్టు, ఒక రికార్డు అసిస్టెంట్ పోస్టులు రానున్నాయి..ఖమ్మంకు ఏ.డి కార్యాలయం మంజూరి పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలియజేసింది. కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని కృష్ణమురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకు సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు
మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. సమాచార శాఖ పురోభివృద్ధికి మరింత సహకారం అందించాలని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) కోరింది.

## గృహలక్ష్మి బిల్లుల మంజూరుకై కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా



హన్మకొండ జిల్లా /కలెక్టరేట్ /అక్షరం న్యూస్ :

లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎలాంటి ధరఖాస్తులు లేకుండా చేర్చలి. బి.ఆ.ర్.ఎస్.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకంలో పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఇండ్లు నిర్మాణం చేపట్టిన 3000 మంది లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీల్లోని ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులల్లోకి చేర్చి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ను కలిసి కోరాడు. గృహలక్ష్మి పథకంలో రూ.3 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని ఉద్దేశంతో లబ్దిదారులంతా పాత గృహాలు కూల్చేసి నూతన ఇండ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు.ప్రతి లబ్ధిదారుల ఇంటికి అధికారులు నేరుగా పరిశీలించి మంజూరు పత్రాలు అందచేయడం జరిగిందని అన్నాడు.ఇప్పుడు ప్రభుత్వం మారగానే గృహలక్ష్మి పథకం రద్దు చేసినట్లు ఉత్తర్వులు విడుదల చేశారు.మల్లి కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రకటిస్తే ప్రస్తుతం పురోగతిలో ఉన్నఇండ్ల లబ్ధిదారులు రోడ్డున పడుతారని తెలిపాడు.ఇండ్లు లేని నిరుపేదల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని అన్నాడు.

## ప్రజా పాలన




వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాజక్కపల్లి సర్పంచ్ రమేష్ అన్నారు.ప్రజా పాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించి,ఆరు గ్యారంటీల పథకంలోలబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగంచేసుకోవాలి

- ప్రజలు ప్రతిపక్షాల అవాస్తవాలను నమ్మవద్దు
- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే: మదన్ మోహన్ రావు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 4/అక్ష రం న్యూస్: ఎల్లారెడ్డి డివిజన్ నాగిరెడ్డిపేట మండల కేంద్రంతో పాటు బెజగం చెరువు తండా గ్రామాలలో గురువారం ఎల్లారెడ్డి ఎ మ్మెల్యే మదన్ మోహన్ రావు అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రజాపాలన కా ర్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క రూ తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాల ని ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు సంక్షేమం కో సం కృషి చేస్తుందని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ప్రతిపక్ష నాయకులు ఆవాస్తవాలను సృష్టించి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఇటు వంటి చర్యలకు సహించేది లేదని ప్రతిపక్ష నాయకులను ఈ సందర్భంగా ఆయన హె చ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా వందరోజు ల లోపు మిగిలిన నాలుగు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు అ ధికారంలోకి వచ్చిన 48 గంటల్లోగా రెండు హామీలను అమలు చేసిన విషయాన్ని ప్ర తిపక్ష నాయకులు గ్రహించాలని సూచించా రు టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆయన మండిపడ్డారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాల్ తుమ్మెద మాజీ సొసైటీ చైర్మన్ గుడిపల్లి రామచంద ర్ రెడ్డి విట్టల్ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్ బో యిని రాధా విఠల్ పోచారం సర్పంచ్ విజి త శ్రీనివాస్ రెడ్డి మాజీ మండల ఉపాధ్యక్షు డు కే గోపాల్ ధర్మారెడ్డి సర్పంచ్ శ్రీధర్ గౌడ్ సీనియర్ నాయకుడు బొల్లు నరసింహారెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు

## లూయి బ్రెయిలీ జయంతి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ అనిత రెడ్డి



వరంగల్ జిల్లా /కొత్త వాడ /అక్షరం న్యూస్ :

లూయిస్ బ్రెయిలీ జయంతి ఉత్సవాలలో ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి వరంగల్ లోని లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల సందర్శించి వేడుకలో పాల్గొని అంధ పిల్లలకు ఆత్మీయ స్పర్శ ను అందించారు. సంస్థ నిర్వాహకురాలు కళ్యాణి అధ్యక్షతన జరిగింది డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అంధులు చూపులేక పోయినా మనో నేత్రములతో చూడగలరని, అత్యంత ప్రతిభ వీరికి ఉంటుందని దానిని ప్రోత్సాహించి మేమున్నాం అన్న దైర్యం అందించాలని అన్నారు, పిల్లలతో చాలా సేపు సమయం గడిపి వారి సాదకబాదకాలు అడిగి తెలుసుకుని అమ్మలా ఆత్మీయ స్పర్శ అందించారు. అంధుల సెవ దైవ సేవ అన్నారు. డాక్టర్ అనితా రెడ్డి, నేరెళ్ళ శోభ, డాక్టర్ లక్షీనారాయణ, ఫాదర్ జెరోం, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# "మేము మా కూతుర్ని రాణీ లాగా చూసుకున్నాం "

- మన పిల్లలకు ఇల్లు ఎలా నడపాలో తెలియకుండా ఉంటే ఎలా?
- తల్లిదండ్రులుగా మన బాధ్యత మనం నేర్పించకపోతే ఇంకెవరు వచ్చి నేర్పుతారు చెప్పండి?
- ఫాతిమా రజాక్ రుద్రంపూర్



భద్రాద్రి జిల్లా అక్షరం న్యూస్‌బీ

మేము మా కూతుర్ని రాణి లాగా చూసుకున్నాం. మా అమ్మాయిని వంట గదిలోకి కూడా రాకుండా చూసు కున్నాము. అసలు ఏ పని చెప్పలేదు, తను కూడా ఏ పని ముట్టుకోలేదు. తను చదువుకోవడంలోనే శ్రద్ధ చూపించేది, ఎప్పుడు చదువుకుంటూనే ఉంటుందని తనకు సమయమే సరిపోటం లేదని" అమ్మాయి తల్లి సమాధానం చెబుతుంది.

మీ అమ్మాయికి ఏం పని చేయటం రాదు, అని అత్తింటి వారు అనే మాటలకు. అంటే మా అమ్మాయి అత్తగారింట్లో అంట్లు తోమాలి, బట్టలు ఉతకాలి అని మీ ఉద్దేశం అని అనుకోకండి. కనీసం వారి పనైనా వారు చేసుకునేటట్లు తయారు చేయాలి, ఇంకా అలవాటుగా మార్చాలి. చదువుకోవటం అంటే అసలు పని చేయటమే రాదని అర్థం కాదు కదా! అంటే ఇంత చదువుకొని మా అమ్మాయి ఇంటి పనులు చేయడానికా ! అనే వారు కూడా లేరని అనలేం.

### తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే తర్ఫీదు

ఈనాటి సమాజంలో బాగా చదువుకుని, ఆర్థికంగా నిలదొక్కుకున్నా కూడా ఇంట్లో గొడవలు, రోజువారి వచ్చే సమస్యలు, భార్యాభర్తల సమస్యలు, ఇంట్లో గొడవలు సర్దు సర్దుకోక పోవడం, కపుల్స్ కోచింగ్ ఇలాంటి సమస్యలన్నిటికీ పునాది బలంగా ఉండకపోవడానికి కారణం ఏమిటనే విషయంపై ఆలోచిస్తే పిల్లలకు పనులను నేర్పకపోవటమే. ముఖ్యంగా తల్లులు గమనించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో చిన్నతనం ఏమి లేదు,మీకు కూడా మీ తల్లులు నేర్పించారు కదా! నిద్ర లేవగానే పక్క సర్దడం, ఇల్లు ఊడవడం, వంట చేయటం, ఇల్లు సర్దటం. బట్టలు ఉతుక్కోవటం, ఇస్త్రీ చేయడం, ఇల్లు శుభ్రంగా ఉంచుకోటం ఇంకా ఎన్నో, అలాగే మీ పిల్లలకు కూడా నేర్పించాలి కదా!

ఇప్పటికీ తల్లులు, పిల్లల పనులన్నిటిని చేస్తూ ఇంకా వాళ్ళకి తినటానికి కూడా సమయం లేకుంటే "నేనే టిఫిన్ చేసి పెడతాను, ఇస్త్రీ చేసి పెడతాను" అని చెప్పుకుంటారు.

### అమ్మాయిలకు చదువుకోవటం అంటే పనిచేయటం రాదని కాదు

మీ అమ్మాయి స్కూల్ కి వెళ్తుంది, చిన్న వయసు అంటే సరే. కాలేజీ లేదా యూనివర్సిటీ చదువుతూ కూడా ఇంకా తల్లిదండ్రుల ఆకలి చూడటం లేదంటే ఆలోచించాలి. వంట చేసి పెట్టాల్సింది పోయి, తల్లి వండి పెట్టడం సరికాదు! కూతురు తల్లిని అడగాలి, తల్లి కూతుర్ని కాదు. చదువుకుంటే అన్ని పనులకు విరామం అని కాదు. దయచేసి ఇలా చేయకండి. ఒక్కొక్క ఇంట్లో తల్లితోపాటు ఇద్దరూ లేదా ముగ్గురు ఆడపిల్లలున్నా ఇల్లును చూస్తే ఎంత అశుభ్రంగా, వస్తువులు చిందర వందరగా పడి ఉండటం చూస్తాం. వెళ్లిన వాళ్ళు అక్కడ కనీసం కూర్చోవడానికి కూడా ఇష్టపడనంతగా ఉంటుంది అక్కడి వాతావరణం. చాలామంది ఇళ్లల్లో వంటగదిలోకి వెళితే ఏదో తమాషా జరిగినట్టు, పొయ్యి చుట్టూ అశుభ్రంగా ఉండటం,గిన్నెలు ఎక్కడపడితే అక్కడ చిందర వందరగా పడి ఉండటం చూస్తాం. ఖరీదైన బంగ్లాలలో అయినా పూరి గుడిసెలో అయినా ఇంట్లో ప్రతి వస్తువు చక్కగా సర్ది పెట్టు కోవటం,బట్టలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నీటిగా మడత పెట్టి పెట్టడం, ముడత బట్టలు ఇస్త్రీ చేసుకోవడం, శుభ్రంగా తోమిన గిన్నె లను చక్కగా సర్దుకోవడం ఇలాంటి పనులన్నీ ఒక పద్ధతి ప్రకారం అలవాటు చేసుకోవాలి. ఇంటిని చూసి ఇల్లాలిని చూడమన్నట్లు.

నేను ఇలాంటి ఇండ్లను కూడా చూశాను. ఒకరోజు పనిమనిషి రాకుంటే ఆరోజు అంట్లు కూడా తోమరు. ఇల్లు శుభ్రం చేయరు ,ఎందుకని అడిగితే వాళ్ళు చెప్పే సమాధానం పనిమనిషి రాలేదని,మేము ఎప్పుడు ఇలాంటి పనులు చేయమని. అమ్మాయిలకు ముఖ్యంగా చదువుకోవటం అంటే పనిచేయటం రాదని కాదు, చదువుతోపాటు పనిచేయడం కూడా ముఖ్యమే, జీవితంలో ఇవన్నీ భాగమే అన్న విషయాన్ని తల్లిదండ్రులు తెలియజేయాలి. చదవేస్తే ఉన్న మతి పోయినట్టు, ఇవన్నీ అమ్మాయికే కాదు, అబ్బాయికి కూడా నేర్పించాలి. బయటికి వెళ్లి సరుకులు, కూరగాయలు తేవటం లాంటి వగైరా, మగ పిల్లలు బయటికి వెళ్లి ఎన్ని పనులు చేయగలరో అన్ని పనులన్నీటిని నేర్పించాలి. ఈ రోజుల్లో అబ్బాయి కూడా వంట చేయటం, తన గదిని శు భ్రపరుచుకోవడం, పుస్తకాలు చక్కగా సర్దుకోవడం లాంటి అన్ని పనులను నేర్పించాలి.

### పిల్లలకు బాధ్యతలు నేర్పించాల్సింది పెద్దలుగా, తల్లిదండ్రులుగా మన బాధ్యత

మా పిల్లలకి అసలు ఏం పని రాదు, అని గొప్పగా చెప్పుకునే తల్లిదండ్రులు కూడా ఉన్నారు. మన పిల్లలకు ఇల్లును ఎలా నడపాలో తెలియకుండా ఉంటే ఎలా? రేపు వీళ్లు సమాజంలో భాగస్వాములుగా జీవించాలి. రేపటి రోజు మన కూతురు వేరొక ఇంటికి వెళ్లాలి, మన కొడుకు మరొక ఇంటి నుంచి అమ్మాయిని తీసుకుని రావాలి, వీళ్ళందరికీ బాధ్యతలు నేర్పించాల్సింది పెద్దలుగా, తల్లిదండ్రులుగా మన బాధ్యత. మనం నేర్పించకపోతే ఇంకెవరు వచ్చి నేర్పుతారు చెప్పండి?

### విపరీతంగా పెరిగి పోతున్న విడాకుల వ్యవహారం

గత కొన్ని సంవత్సరాలుగా విడాకులు తీసుకోవడం ఎంత ఎక్కువగా పెరిగిపోతున్నాయో, అంటే ఒక్క వారంలో 500 లకు పైగా విడాకులు జరుగుతున్నాయి. అదిగో పెళ్లి ఇదిగో విడాకులు అన్నట్లు, ఇవి ఎంతో వేగంగా పెరిగిపోతున్నాయి. ఈరోజుల్లో చాలా కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడి ఉన్నాయి. అదే బలం అనుకొని తల్లిదండ్రులు, పిల్లలు డబ్బే ముఖ్యమని అనుకుంటున్నారు. వారికి తమ పనులు చేసుకుంటూ, పెద్దవారికి కూడా పనిలో సహాయపడాలనే ఆలోచన కూడా రాకుండా, డబ్బే సర్వస్వం అని, అన్ని పనులు అయిపోతాయని, కేవలం చదువుకుంటే చాలు అన్న ధోరణి ఈనాటి సమాజంలో కనిపిస్తుంది.

ఉన్నత చదువులు చదువుకుని, సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు చేస్తూ ఉన్న జంటలు కూడా ఎక్కువగా విడాకులు తీసుకోవడానికి పోలీస్ స్టేషన్ల చుట్టూ, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఎందుకని ఆరా తీస్తే తన భార్యకి నిద్ర లేవంగానే పక్క మడత పెట్టడం కూడా రాదని, బ్రష్ మీద పేస్టు పెట్టేటప్పుడు అడ్డదిడ్డంగా ఒత్తుతుందని, ఒక పద్ధతి లేకుండా వ్యవహరిస్తుందని భర్త ఫిర్యాదు. ఇంకొక జంటలో ఇంట్లో వస్తువులు చిందరవందరగా పడేస్తుందని నీట్ గా సర్ది పెట్టదని, మరొక జంటలో తన భర్తకి, భార్యతో ఎలా మసులుకోవాలో కూడా తెలియదని, తన తరపు వారిని గౌరవించడం కూడా తెలీదని భార్య ఫిర్యాదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఈనాటి జంటలో కనబడుతున్నాయి. సర్దుకుపోయే గుణం, మార్పు తీసుకురాగలనన్న నమ్మకం, ప్రయత్నం ఏమాత్రం ఉండటం లేదు.

ఇంటికి ఎవరైనా బంధువులు వస్తే పిల్లలు వారితో గడపడం కూడా చాలా అరుదు.'మా అమ్మాయికి సిగ్గు, మా వాడు ఎవరితోనూ కలవడండీ లేదా చదువుకుంటున్నారు పరీక్షలు ఉన్నాయి ' అనే తల్లిదండ్రులు కూడా వారిని దూరంగా ఉంచుతారు. ఇది సరైన పద్ధతి కాదు. అలా చేయకండి, వారితో మాట్లాడిపించండి, మర్యాదతో వ్యవహరించడం నేర్పండి. వారికి భోజనం వడ్డించేటప్పుడు మీ పిల్లల చేత వడ్డించమని చెప్పండి. కొంత సమయమే కదా! పెద్దవారైనంక వీళ్ళు సమాజంలో జీవించాలి కదా! సమాజంలో సత్సంబంధాలు కలిగి ఉండాలంటే, వారికి సోషల్ స్కిల్స్ అవసరం కదా! ఒక మంచి వ్యక్తిగా జీవించాలంటే ఇవన్నీ ఎంతో అవసరం. అందుకే

**"ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం ఏమన్నారంటే "దేవుని త్రాసులో మంచి నడవడిక కంటే బరువైన వస్తువు మరేదీ లేదు" (అబూదావుద్), (తిర్మిజీ)"**

## ఇందిరమ్మ పాలకై ప్రజాపాలన సభలు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల






- తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.04/అక్షరం న్యూస్‌బీ కాంగ్రెస్ ఎన్నికల వాగ్ధానాల్లో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన సభలతో ఇందిరమ్మ పాలన సాధ్యమనేనని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం పాల్వంచ మండల పరిధిలోని కేశవాపురం, దంతెలబోరా, నారాయణరావుపేట గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో కొత్వాల పాల్గొని, ప్రజలు, లబ్ధిదారులతో ముచ్చటించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రజలు ప్రజాపాలన సభల్లో పాల్గొని, దరఖాస్తులు అందజేసి, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల పిలుపునిచ్చారు. ఎంపిడిఓ అప్పారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, బత్తుల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కొండెబోయిన నాగమణి, సర్పంచ్ లు తెల్లం అలివేలు, ఉపేందర్, బాలు, కాంగ్రెస్ నాయకులు గంధం నర్సింహారావు, గంధం సతీష్, అజ్మీరా రమేష్, శ్రీలతా రెడ్డి, తెల్లం మహేష్, గోసుల సతీష్, సిరిపురపు రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యం కలుగుతుంది

క్రీడలతో మానసికోల్లాసం, దేహదారుఢ్యాలు కలుగుతాయని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ నివాసి కి.శే బొందిల హరి జ్ఞాపకార్ధం ఆయన స్నేహితులు బొందిల హరి మెమోరియల్ క్రికెట్ కప్ ఏర్పాటు చేసి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. సీజన్ - 3 రాష్ట్ర స్థాయి పోటీలలో భాగంగా గురువారం నుండి చేపట్టిన క్రికెట్ పోటీలను కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. క్రికెట్ వంటి అంతర్జాతీయ క్రీడల వలన వ్యక్తిగత సామర్థ్యం వెలుగులోకి వస్తుందన్నారు. బొందిల హరి చిరస్థాయిగా గుర్తించుకోదగిన వ్యక్తి అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్ యర్రంశెట్టి మధు, పెద్దమ్మగుడి డైరెక్టర్ చింతా నాగరాజు, క్రికెట్ పోటీల నిర్వాహకులు ఫరీద్, తంబళ్ళ నాగసత్యం, రెడ్డిమళ్ల మణికంఠ, సంతోష్, ఆర్.కె , వజ్జల రాము, గండు భరత్, ఉండేటి శాంతివర్ధన్, సెయింట్ మారిస్ చర్చి పాస్టర్ అనిల్ కుమార్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి భక్తులుగా జాతరను విజయవంతం చేయండి

- బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలి
- నిర్లక్ష్యం వీడి, బాధ్యతగా వ్యవహరించాలి
- మూడు రోజుల్లో ఉత్సవ కమిటీ నియామకం
- కొత్తకొండ జాతర ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి పొన్నం




హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి4(అక్షరం న్యూస్): ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను దేవుడి భక్తులుగా విజయవంతం చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఉద్దేశించి అన్నారు. ముందుగా మంత్రి హోదాలో మొదటిసారి ఆలయానికి వచ్చిన పొన్నం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు సమీపిస్తున్న తరుణంలో గురువారం వీరభద్ర స్వామి ఆలయంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జాతర ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా శాంతి భద్రతలకు సంబంధించి 3 ఏసీపీ లతో కలిపి సుమారు 600 మంది పోలీసులతో,3 అంచెల భద్రత వ్యవస్థతో జాతరలో పటిష్ట బందోబస్తు నిర్వహించనున్నట్లు డిసిపి బారీ తెలిపారు. వీరన్న జాతరకు వచ్చే రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆర్ అండ్ బి అధికారులపై మంత్రి పొన్నం మండిపడ్డారు. ఇప్పటివరకు జాతరకు చేరుకునే రహదారులపై ప్యాచ్ వర్క్ లకు సంబంధించిన వివరాల గూర్చి అడగగా, రోడ్డు మరమ్మతులకు సంబంధించి ఇంకా పనులు మొదలు పెట్టలేదని అధికారులు సెలవిచ్చారు. జాతరకు ఇంకా ఐదు రోజులే సమయం ఉందని ఇంకా రోడ్ల మరమ్మత్తులు ఎప్పుడు చేపడతారని ఆర్ అండ్ బి అధికారులపై మండిపడ్డారు. భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలవకుండా రోడ్లపై ప్యాచ్ వర్క్ లు, బావుల వద్ద హెచ్చరిక బోర్డులు, రోడ్డు కటింగ్ లు చూసుకోవాలని అన్నారు. వీరన్న జాతరకు టీఎస్ ఆర్టీసీ హుస్నాబాద్, హుజరాబాద్, హన్మకొండ డిపోల నుండి సుమారు 60 బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు ఆర్టిసి ఆర్ఎం శ్రీలత తెలిపారు. కొత్తకొండ జాతరకు వచ్చే భక్తులకు వైద్య సేవల నిమిత్తం మూడు షిఫ్టుల్లో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి అన్ని రకాల పరీక్షలు చేయనున్నట్లు, 108 అంబులెన్స్ ను ఏర్పాటు చేసి, కోవిడ్ నిబంధనలను పాటించే విధంగా చూస్తామని వైద్యాధికారి రాజశేఖర్ తెలిపారు. జాతరలో సుమారు 115 మంది సిబ్బందితో, 36 మంది పంచాయతీ కార్యదర్శులను, మండల ఎంపీడీవో భాస్కర్ ను ప్రత్యేకంగా సానిటేషన్ కు నియమించినట్లు డిపిఓ జగదీశ్వర్ తెలిపారు. జాతర పరిసర ప్రాంతాల్లో అక్రమ మద్యానికి ఎలాంటి తావు లేకుండా చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ ఎస్పై తిరుపతి వివరించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ జాతరలో మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, భక్తులకు త్రాగునీటి సమస్య ఉండకూడదని గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. రాజకీయాలకతీతంగా అందరి సమన్వయంతో కొత్తకొండ ఆలయాన్ని అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. కడిపికొండ నుండి కుమ్మరి బోనం సమర్పించే వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. జాతరలో వీఐపీలకు కల్పించే ప్రత్యేక దర్శన పాస్ లకు 200 చెల్లించి దర్శించుకునే విధంగా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్ ను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, అదనపు కలెక్టర్ మహేందర్ జి, దేవదాయ శాఖ కమిషనర్ సునీత, ఆలయ ఈవో కిషన్ రావు వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన మెగాస్టార్ చిరంజీవి ..

ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్)

రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ని గురువారం రాత్రి ప్రజాభవన్ లో ప్రముఖ సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి ఆయన సతీమణి సురేఖ లు మర్యాదపూర్వకంగా కలిశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కాశ్మీర్ నుంచి తెప్పించిన శాలువాతో చిరంజీవి సత్కరించారు. చిరంజీవి దంపతులకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి భట్టి విక్రమార్క సత్కారం చేశారు. ఆయన వెంట కుమారుడు సూర్య విక్రమాదిత్య ఉన్నారు.



# వైరా మార్కెట్ యార్డ్ నందు రైతుల నిరసన..

- తేమ శాతం, సంచుల కొరతతో ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన..

ఖమ్మం/ వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం సంచులు కొరత పేరుతో ధాన్యం కాంటాలు వేయకుండా రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని మార్కెట్ యార్డ్ ముందు రైతుల నిరసన చేపట్టారు. వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రైతుల తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతం సంచుల కొరత పేరుతో ధాన్యం కాంటాలు వేయకుండా రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డులో ధాన్యం బోసి 15 రోజులు గడుస్తున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమంది రైతులు తెచ్చిన ధాన్యాన్ని కాంటాలు వేసి వెంటనే లారీలకు ఎత్తుతున్నారని తెలిపారు. మార్కెట్ యార్డు మొత్తం ధాన్యంతో నిండిపోయిందని వర్షం వస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు కలగజేసుకొని అధికారులతో మాట్లాడి నిరసన విరమించారు. అధికారులు వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




# యథేచ్ఛగా అక్రమ మట్టి దందా...

## తవ్వుకున్నోడికి తవ్వుకున్నంత!

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-04(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలంలో మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎర్రమట్టి, గ్రావెల్ మట్టి ఏదైనా చిటికెలో ఎన్ని ట్రాక్టర్ల లోడు కావాలన్నా ఇస్తారు. రాత్రి, పగలు.. ఎక్కడ.. ఎంత తవ్వినా అడిగే వారే లేరు. ప్రతిరోజు పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని వేలాది నిప్పుల ట్రిప్పుల ట్రాక్టర్లు తరలిస్తున్నట్లు స్థానికుల ఆరోపిస్తున్నారు.

అక్రమార్కులకు అడ్డే లేదు. వాల్టా చట్టం ప్రకారం చెరువు,ప్రభుత్వ భూమి, పొ లాల్లో మట్టి తవ్వకాలకు సంబంధిత రెవెన్యూ, గనుల శాఖల అనుమతి పొందాల్సి ఉంది. ఇక్కడ ఎలాంటి అనుమతులు తీసుకోరు. అధికారులు కూడా చూసీచూడనట్లు వదిలేస్తారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మట్టిని టిప్పర్ లలో అక్రమంగా తరలిస్తున్నారు. మండలంలో, రోజురోజుకు పెరిగిపోతున్నామట్టి అక్రమ రవాణాని పట్టించుకునే నాధుడే కరువయ్యాడని మండల ప్రజలు వాపోతున్నారు. అక్రమ మట్టి వ్యాపారులు ఇష్టారీతిగా టిప్పర్లలో వెంచర్లు తదితర ప్రాంతాలకు తరలిస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. అక్రమ మట్టి రవాణాకు అడ్డాగా మారింది. ముస్తాబాద్ మండలం నామపూర్ గూడెం శివారులో నుంచి అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. భూమి మెరక చేయ డానికి మట్టి అవసరం. మట్టి ఇష్టానుసారం తవ్వి రవాణా చేస్తున్నారు. రవాణా చేసే ట్రాక్టర్లకు లౌడు స్పీకర్ల సౌండ్‌తో పాటలు, మితిమీరిన వేగం స్థానికులను భయపెడుతున్నాయి. అధికారుల అవినీతి, అలసత్వం రెవెన్యూ అలసత్వంతో మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. కొందరు అధికారులు అవినీతికి పాల్పడడం వలన రవాణా జరుగుతోంది. ట్రాక్టర్ల వేగంతో ప్రమాదాలు జరిగే విధంగా ఉన్నాయి. అనుమతులు లేని మట్టి తవ్వకాలు నిరోధించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా అక్రమ మట్టి రవాణాకు అడ్డుకట్ట వేస్తారా... అక్రమ మట్టి రవాణా వ్యాపారుల ఆగడాలకు రెవెన్యూ అధికారులు, అజ్యం పోస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.





# గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాందాస్ నాయక్..

- ఫ్యాక్టరీలను 9 నెలల్లో పూర్తి చేయాలి..
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం/ వైరా జనవరి 4 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం అంజనాపురం గ్రామ సమీపంలోని గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అంజనాపురం గ్రామంలో నిర్మాణం చేపట్టే గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీని తొమ్మిది నెలలలో పూర్తిచేయాలని కంపెనీ నిర్వాహకులను ఆదేశించారు. ఈ ప్రాంతంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీకి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం తరపున న్యాయం చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతులు ఫ్యాక్టరీని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. పామాయిల్ సాగును విస్తృత పరచాలని కోరారు. అనంతరం లాలాపురం సమీపంలోని సర్ రైస్ మిల్లును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, గోద్రెజ్ కంపెనీ నిర్వాహకులు స్థానిక ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.




# రాష్ట్రాన్ని దోచుకొని 420 లుగా మిగిలిపోయింది మీ కుటుంబమే కేటీఆర్: వరంగల్ ఎంపీ ఆస్పిరేంట్ డాక్టర్ పేరుమాండ్ల రామక్రిష్ణ

హన్మకొండ జిల్లా /సుబేదారి /అక్షరం న్యూస్ :రాజ్యాంగ పదవిలో వున్న కెటిఆర్ వివాదాస్పద వాక్యాలు చేయటాన్ని ఖండిస్తూ వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ రామకృష్ణ మాట్లాడుతూ ఈరోజు హన్మకొండలోనీ ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతూ శ్వేతా పత్ర కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీని కేటీఆర్ విమర్శించడం కాంగ్రెస్ ప్రభుత్వన్ని 420 అని వ్యాఖ్యానించడం, సరైన పద్ధతి కాదని కేటీఆర్ ఇలా అనడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్, కెసిఆర్ చేసిన పాలన ప్రజలందరూ చూశారని అందుకే ప్రజలు మీకు సరైన గుణపాఠం చెప్పారని అసలైన 420 లు మీరేనని రామకృష్ణ విలేకరుల సమావేశంలో చెప్పాడు. రేవంత్ రెడ్డి చెప్పిన విధంగానే ఆరు పథకాల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని ప్రజలు కూడా ఈ పథకాలను స్వీకరిస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించడం ఓర్చుకోలేక కేటీఆర్ కావాలనే ప్రభుత్వాన్ని విమర్శించారని రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రతి గ్రామాలలో ప్రజాపాలన అనే కార్యక్రమాలను ఏర్పాటు చేశారని ప్రతి నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యేలు ప్రజలలోకి వెళ్లి అప్లికేషన్ల స్వీకరణను పరిశీలిస్తూ ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని డాక్టర్ రామకృష్ణ అన్నాడు. ఈ కార్యక్రమం లో నందిపక భాస్కర్ జన్ను నరేందర్ మధు పొన్నం మహేష్ గౌడ్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు



# స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గం ఇంచార్జ్ ఇందిరాకు న్యూ ఇయర్ శుభాకాంక్షలు

జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి 4 :

టిపిసీసీ ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరాను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి, పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, జిల్లా నాయకులు మంద రమేష్, రఘునాథపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, మినుముల వెంకట్ రెడ్డి, శాగ శ్రీనివాస్ ఉన్నారు

# మనస్థాపానికి గురై యువతి ఆత్మహత్య

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-04(అక్షరం న్యూస్)

మనస్థాపానికి గురైన యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘట న ముస్తాబాద్ మండలం చీకోడ్ గ్రామంలో చోటుచేసుకుంది. ముస్తాబాద్ ఎస్.ఐ. శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంముస్తాబాద్ మండలం చీకోడు గ్రామానికి చెందిన పడిగే కావ్య (19 ) కుటుంబ సమస్యల దృష్ట్యా మనస్థాపానికి గురై తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరివేసుకొని చనిపోయిందని ఎస్ ఐ తెలిపారు మృతురాలి తండ్రి మల్లయ్య దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తెలిపారు.



## లోకసభ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ నేతలు

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-04(అక్షరం న్యూస్)

లోక్‌సభ ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా తెలంగాణ భవన్ లో గురువారం జరిగిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ముస్తాబాద్ మండల ప్రజాప్రతినిధులు, బీ ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ గళం, బలం, దళం పార్లమెంటులో చూడాలంటే బీఆర్ఎస్ గెలవాలన్నారు. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేది కేవలం బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. బీఆర్ఎస్‌కు ప్రధాన కేంద్రం, ప్రధాన అజెండా తెలంగాణనే అని చెప్పారు. దేశంలో ఒక్కో రాష్ట్రం పేరు చెప్తే ఒక్కో నేత గుర్తు వస్తారని, అలా జాతీయ స్థాయిలో తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది కేసీఆర్ పేరు మాత్రమేనని హర్షించారు.కేసీఆర్ వల్ల తెలంగాణ వచ్చింది, ఈ రాష్ట్రానికి గుర్తింపు వచ్చిందని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చ కొనసాగింది అని. మీటింగ్‌కు హాజరయ్యే ముఖ్యనేతల అభిప్రాయాలు తీసుకుని పటిష్టమైన కార్యాచరణను రూపొందించనున్నారన్నారు . పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జరగబోతున్న ప్రజాక్షేత్రంలో ప్రచారపర్వాన్ని బలంగా నిర్వహిస్తా మని తెలిపారు ఈ సమావేశంలో టేస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ముస్తాబాద్ ఎంపీపీ జనగాం శరత్ రావు , జడ్పిటిసి గుండం నర్సయ్య ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ పోతుగల్ ప్యాక్స్ చైర్మన్ తన్నీరు బాపురావు సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చీటీ వెంకట నర్సింగరావు , మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య , మాజీ ఉమ్మడి జిల్లా కోఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా , చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడిచర్ల దేవయ్య కల్వకుంట్ల మురళీధర్ రావు , ముస్తాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గూడూరి భరత్ , అన్వర్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం మాఫియాను అరికట్టాలి బెల్టుషాపులను నియంత్రించాలి

**దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జనవరి 4 /అక్షర్సన్ న్యూస్ : పట్టణంలో ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కి విచ్చలవిడిగా నడుపుతున్న బెల్ట్ షాపులను వెంటనే సీజ్ చేయాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజ్ డిమాండ్ చేశారు. స్థానిక ఏఎంసి కాలనీ లో గురువారం మద్యం బెల్టుషాపులను నియంత్రించాలనే నినాదంతో మద్యం బెల్టుషాపులకు వ్యతిరేకంగా కాలనీ వాసులతో కలిసి నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. విచ్చలవిడిగా నడుపుతున్న బెల్టుషాపులను తొలగించి మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని అన్నారు. మద్యం అధిక ధరలకు అమ్మడం వలన సామాన్య జనం చాలా దోపిడీకి గురవుతున్నారని అంతేకాకుండా భద్రాచలం పట్టణంలో గుడి దగ్గర, బడి దగ్గర, హాస్టల్స్ దగ్గర, ఎక్కడబడితే అక్కడ బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. దీనివలన చిన్న పిల్లల,విద్యార్థులు, మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్ అధికారులు వీటిపై చర్యలు తీసుకోకపోతే దళిత ప్రజా సంఘం ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమం చేయడమే కాకుండా రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని దీని పై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని అల్లాడి జయరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుసిని మంజువాణి, నాల్లారపు రాజు,ప్రమీల, జయమ్మ, జస్వంత్, మణి, వంశీ, సత్యవతి, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు విలాసోత్సవం

- కల్ప వృక్ష వాహనంపై రామయ్య
- ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్యం
- గోకుల రామం మండపంలో హరిచంద్ర నాయక్ ఆధ్వర్యంలో రాపత్తు ఉత్సవం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 4/ అక్షరం న్యూస్ : పట్టణంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గోకుల రామం మండపంలో రాపత్తు ఉత్సవం ఘనంగా జరిగింది. ఉత్సవంలో స్వామివారు తిరుమల శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసునిగా భక్తులకు దర్శనమిచ్చారు. డిసెంబర్ 23 నుంచి జరుగుతున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా స్వామి వారు రోజుకు ఒక ప్రదేశం వద్దకు వెళ్లి వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గురువారం సాయంత్రం బానోత్ హరిచంద్ర నాయక్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా వెంకటేశ్వర స్వామి అలంకరణలో ఉన్న స్వామివారిని కల్పవృక్ష వాహనంపై కూర్చుండబెట్టి ఊరేగింపుగా గోకుల రామం మండపం వద్దకు తీసుకువెళ్లారు.

మంగళ వాయిద్యాలు వేదమంత్రాల నడుమ ఊరేగుతూ వెళ్లిన స్వామివారికి భక్తులు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం స్వామివారి పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్న తొమ్మిది వందల ఎకరాల భూముల్లో గల గోకుల రామం మండపం వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులను ఉభయ దాతలు హరిచంద్ర నాయక్ దంపతులు పూలమాలలతో సన్మానించారు.పూజల్లో బానోత్ హరిచంద్ర నాయక్ సతీమణి ఈశ్వరి, కుమారులు జ్యోతి స్వరూప్, సాయి చందు తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి

### ఆరు గ్యారేంటిల పలు సందేహాలపై

# అక్షరం న్యూస్ ఫోకస్

## సందేహాలకు అధికారుల నుండి సమాధానాలు

రాజన్నసిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-04(అక్షరం న్యూస్)

తెలంగాణలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వ అభయహస్తం గ్యారంటీల అమలుకు గాను.. అర్హుల నుంచి డిసెంబర్ 28 నుంచి ప్రజాపాలన పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపట్టి దరఖాస్తులు స్వీకరిస్తోంది. జనవరి 6 వరకు ప్రజల నుంచి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించనుంది. అయితే చాలా మందికి రేషన్ కార్డులు లేవు. దానికి తోడు ఉపాధి నిమిత్తం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. రేషన్ కార్డు ఓ చోట, ఆధార్ కార్డు అడ్రస్ ఓ చోట, గ్యాస్ కనెక్షన్ అడ్రస్ మరో చోట ఇలా.. వేరు వేరు అడ్రస్‌లు ఉన్నాయి. దీంతో చాలా మంది అర్హులైన ప్రజలు తమకు పథకం వర్తిస్తుందో లేదో అనే ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ గ్యారంటీలపై వ్యక్తమవుతున్న చాలా ప్రశ్నలకు అధికారులు సమాధానమిచ్చారు. అవెంటో ఓ సారి చూద్దాం.

ప్రశ్న: మేము ఇతర ప్రాంతాల్లో ఉంటున్నాము.. మా కుటుంబ సభ్యులు అందరం స్వయంగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలా?

జవాబు: యజమాని తన కుటుంబ సభ్యులతో కలిసి అందరూ వచ్చి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు. కుటుంబంలో ఎవరో ఒకరు వచ్చి దరఖాస్తుకు అవసరమయ్యే జిరాక్స్‌లు తీసుకొని వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు.

ప్రశ్న: మేం నలుగురం అన్నదమ్ములం. ముగ్గురు అన్నలు వేరే ప్రాంతాలలో ఉంటున్నారు. నేను ఒక్కడినే ఊర్లో ఉంటున్నాను.. నేను మా అన్నదమ్ముల దరఖాస్తు నేను ఇవ్వవచ్చా...?

జవాబు: ఇవ్వవచ్చు.

ప్రశ్న: మాది ఉమ్మడి కుటుంబం.. కానీ అన్నదమ్ములందరము వేరుగా ఉంటున్నాము.. మాకు రేషన్ కార్డులు వేరే సపరేట్‌గా ఉన్నాయి.. మాకందరికీ వేరువేరుగా ఫామ్స్ అందరికీ ఇస్తారా?

జవాబు: ప్రతి కుటుంబం వాళ్లకి ఇస్తారు... వేరువేరుగా అప్లై చేసుకోవచ్చు..(ఒకవేళ అందరూ ఒకే రేషన్ కార్డులు ఉంటే ఒక ఫామ్ సరిపోతుంది)

ప్రశ్న: నాకు ఈ గ్రామంలోనే రేషన్ కార్డు ఉంది.. ఆధార్ కార్డు మాత్రం హైదరాబాద్‌లో ఉంది.. గ్యాస్ కనెక్షన్ కూడా అక్కడే ఉంది.. నేను ఎక్కడ అప్లై చేసుకోవాలి?

జవాబు: మీ రేషన్ కార్డు ఇక్కడే ఉంది కాబట్టి.. ఇక్కడే అప్లై చేసుకోవాలి.. ఆధార్ కార్డు గ్యాస్ కనెక్షన్ ఎక్కడ ఉన్నా పర్వాలేదు..(రేషన్ కార్డ్ అడ్రస్ ముఖ్యం

ప్రశ్న: నాకు రేషన్ కార్డు లేదు నేను ఈ ఆరు పథకాలకి అర్హునేనా.. నేను అప్లై చేసుకోవాలా వద్దా?

జవాబు: ప్రజా పాలన దరఖాస్తు ఫారంలో మొదటి పేజీ 6 నంబర్‌లో రేషన్ కార్డ్ సంఖ్య అన్న దగ్గర నాకు రేషన్ కార్డు లేదు అని వ్రాయాలి. దీనికి వేరుగా దరఖాస్తు ఏమీ లేదు. అర్హులైన అన్నీ కాలమ్స్‌ని నింపి దీనితోపాటు తెల్ల పేపర్ మీద నాకు రేషన్ కార్డు లేదు నా కుటుంబ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయని ప్రజా పాలన అధికారికి వ్రాసి ప్రజా పాలన దరఖాస్తుతో కలిపి ఇవ్వాలి.

ప్రశ్న: మా తల్లిదండ్రులకు నాకు.. నా పిల్లలకు ఒకటే రేషన్ కార్డు ఉన్నది.. అందరూ అప్లై చేసుకోవాలా?

జవాబు: ఒకే కార్డు మీద కుటుంబ సభ్యులందరూ ఉంటే వేరే అప్లై చేయాల్సిన అవసరం లేదు. తల్లిదండ్రులకు సపరేట్ రేషన్ కార్డు ఉంటే.. మీకు సపరేట్ రేషన్ కార్డు ఉంటే.. రెండు దరఖాస్తులు నింపాల్సిన అవసరం ఉంటుంది.

ప్రశ్న: నాకు మా తల్లిదండ్రుల రేషన్ కార్డులో పేరు ఉంది.. నాతోపాటు నా పిల్లలు కూడా ఉన్నారు.. నాకు సపరేట్ రేషన్ కార్డు కావాలి ఏం చేయాలి

జవాబు: ప్రజాపాలన దరఖాస్తుతో పాటు తెల్ల పేపర్ మీద నాకు రేషన్ కార్డు కావాలని తమ వివరాలు రాసి ప్రజా పాలన అధికారికి ఇవ్వాల్సి ఉంటుంది

ప్రశ్న: మహాలక్ష్మి పథకం అంటే ఏమిటి ఎవరెవరు అప్లై చేసుకోవాలి?

జవాబు: 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 2500 రావాలని ఈ పథకం ఉద్దేశం.. ఇంతకుముందు ఏ విధంగానైనా ఏ పెన్షన్ వస్తున్న వారు ఈ పథకానికి అర్హులు కారు.

ప్రశ్న: మహాలక్ష్మి పథకంలో 500 రూపాయల సబ్సిడీ రావాలంటే ఎలా అప్లై చేసుకోవాలి.. నాకు హైదరాబాదులో గ్యాస్ కనెక్షన్ ఉంది నేను ఎక్కడ అప్లై చేసుకోవాలి?

జవాబు: మీకు రేషన్ కార్డు ఊర్లో ఉంటే ఇక్కడే అప్లై చేసుకోవాలి.. గ్యాస్ కనెక్షన్ ఎక్కడ ఉన్నా పర్వాలేదు. (రేషన్ కార్డు ఎక్కడ ఉంటే అక్కడ అప్లై చేసుకోవాలి.. రేషన్ కార్డు లేని వారు ఆధార్ కార్డుతో అప్లై చేసుకోవాలి




ప్రశ్న: నాకు పెళ్లయింది మా భార్యకు రేషన్ కార్డులో పేరు లేదు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందా...?

జవాబు: వర్తిస్తుంది.. తెల్ల పేపర్ మీద వివరాలు రాసి ఇవ్వాల్సి ఉంటుంది. రేషన్ కార్డు వచ్చిన తర్వాత మీ భార్యకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది.

ప్రశ్న: నాకు రేషన్ కార్డు లేదు.. ఆధార్ కార్డు ఊర్లోనే ఉంది.. నాకు గ్యాస్ కనెక్షన్ హైదరాబాదులో ఉంది.. భూమి కూడా వేరే ఊర్లో ఉంది. నేను ఏం చేయాలి?

జవాబు: రేషన్ కార్డు లేకపోయినా ఆధార్ కార్డు అడ్రస్ ఇక్కడే ఉంది కాబట్టి ఇక్కడే అప్లై చేసుకోవాలి... గ్యాస్ కనెక్షన్ ఎక్కడ ఉన్నా మీకు భూమి ఎక్కడ ఉన్నా ఇక్కడే అప్లై చేసుకోవాలి

ప్రశ్న: ఇందిరమ్మ పథకం ఎవరెవరికి వర్తిస్తుంది?

జవాబు: సొంత ఇల్లు లేని వారందరికీ ఈ పథకం వర్తిస్తుంది.

ప్రశ్న: గృహజ్యోతి పథకం ఎవరికి వర్తిస్తుంది?

జవాబు: ఇంటి మీటర్ ఉన్న ప్రతి వారికి ఈ గృహ జ్యోతి కింద 200యూనిట్ల సబ్సిడీ వర్తిస్తుంది. ఒకే ఇంట్లో ఉంటూ ఇల్లు పంచుకొని వేరువేరుగా సర్వీస్ నంబర్లు ఉన్నచో అందరికీ వర్తిస్తుంది

ప్రశ్న: చేయూత పథకం ఎవరికి వర్తిస్తుంది?

జవాబు: 57 సంవత్సరాలు నిండి ఏ విధంగా పెన్షన్ రానివారు అప్లై చేసుకోవాలి. దివ్యాంగులు అయితే 6000 పెన్షన్ రావాలంటే సదరం సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలి

ప్రశ్న: రైతు భరోసా అంటే ఏమిటి.. ఎవరెవరికి వర్తిస్తుంది.. నాకు గతంలో రైతు బంధు వస్తుంది నేను అప్లై చేసుకోవాలా వద్దా?

జవాబు: ఒక రైతుకు ఇంత భూమి ఉన్న వాళ్లకే వర్తిస్తుంది అనే.. అంశం ప్రస్తుతం లేదు. మార్పులు చేర్పులు అయ్యి కొత్త పాసుబుక్కు వచ్చి ఉంటే వారు మాత్రమే రైతు భరోసాకు అప్లై చేసుకోవాలి. గతంలో రైతుబంధు తీసుకున్న రైతులు అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదు.

# ఉత్కంఠ భరితంగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు




- ఖమ్మం, భద్రాచలం జట్ల గెలుపు
- చివరి బంతి వరకు తేలని ఫలితం
- ఇరుజట్ల అభిమానుల కోలాహలం

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జనవరి 4 /అక్షరం న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్లో గురువారం జరిగిన పోటీల్లో ఖమ్మం జట్టు, చందు లెవెన్ భద్రాచలం జట్లు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్ చేజింగ్ లెవెన్ (పాల్వంచ), మాస్టర్స్ లెవెన్ (ఖమ్మం) జట్లు మధ్య జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఖమ్మం జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. మాస్టర్స్ జట్టులోని టీవీఎస్ నారాయణ తేజ 8 ఫోర్ ల సాయంతో 40 బంతుల్లో 62 పరుగులు, విశాల్ యాదవ్ 5 ఫోర్ల సాయంతో 34 బంతుల్లో 39 పరుగులు చేశారు. 175 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చేజింగ్ లెవెన్ పాల్వంచ జట్టు 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు. ఈ జట్టులోని ప్రణయ్ 39 బంతుల్లో మూడు సిక్సు 7 ఫోర్ల సాయంతో 61 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ లో మంచి ప్రతిభ కనబరిచిన విశాల్ యాదవ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును భద్రాచలం పట్టణ కూరగాయల వ్యాపారి పసుపులేటి రామకృష్ణ అందజేశారు. మధ్యాహ్నం కుంట స్పోర్ట్స్ క్లబ్ (చతీస్ ఘడ్), చందు లెవెన్ భద్రాచలం జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగింది. మ్యాచ్ ఆద్యంతంనువ్వా నేనా అన్నట్లు సాగింది. గ్రౌండ్ లోని నలదిక్కులా ఇరుజట్ల అభిమానుల కేరింతల మధ్య, బాణాసంచా మోతలతో ఫైనల్ మ్యాచ్ ను తలపించే విధంగా జరిగింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన చందు లెవెన్ భద్రాచలం జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి148 పరుగులు సాధించారు. ఈ జట్టు లోని సన్నీ రెండు సిక్సులు 8 ఫోర్ ల సాయంతో 27 బంతుల్లో 56 పరుగులు, ఫ్రైఇజ్ 25 బంతుల్లో 27 పరుగులు చేశారు. చివరకు చందులెవెన్ భద్రాచలం జట్టు ఒక్క పరుగు తేడాతో గెలిచింది. భద్రాచలం జట్టు ఆటగాడు సన్నీకి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కోశాధికారి కుంచాల సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ గుమ్మలూరి శ్రీనివాస్, గౌరవ సలహాదారులు న్యాయవాది పామరాజు తిరుమలరావు, ఎస్ కే పాషా, చందు,సీతారామరాజు, సుంకర శేషుబాబు, సత్తిపండు, గోపి, లల్లు, భద్రాద్రి కప్ ఫౌండర్ ఎం ఎస్ కే మోహన్ రావు, వైన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు బాచినేని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల గుడిసెల్లో వెలుగుల పూదోట ఈ చైతన్య స్వామి..

**మీరే మా దేవుడు మీరే మా రాముడు అంటున్న పల్లె జనం....**



భద్రాద్రి కొత్తవుడెం /భద్రాచలం/ జనవరి 4/ అక్షరం న్యూస్ : ఉభయ తెలుగు రాష్ట్రాలలో అనేక మారుమూల పల్లెల్లో ఆయన సేవలు అమోఘం. ఆనాడు అరణ్యం లో రామచంద్రుడు తిరుగాడినట్లుగా నేడు మన్యం లో అనేక ప్రాంతాలను ప్రతినిత్యం సందర్శిస్తూ కొన్ని వందల కుటుంబాలను స్వధర్మం లోకి స్వాగతిస్తూ గర్వాపసి ద్వారా ఇంటింట నారసింహం అని నృసింహ మంత్రాన్ని బోధిస్తూ మన్యం బిడ్డలతో మమేకమై అనేక సేవలు చేస్తున్న మహర్షి డా. కృష్ణ చైతన్య స్వామి. ఆయన పేరు వింటే పులకించిపోయే పురజనులు ఎందరో, కరోనా కష్టకాలంలో చేసిన సేవలకు నాటి నుండి నేటి వరకు మరిచిపోని పల్లెలెన్నో, గ్రామాల సందర్శనలో భాగంగా ఈరోజు దుమ్ముగూడెం మండలంలోని కొత్త దుమ్ము గూడెం గ్రామాన్ని సందర్శించడం జరిగినది. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు మా ఊరు మా రామచంద్రుడే వచ్చాడని ఆనందంతో డప్పు దరువులతో, హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. చేసిన సేవను మర్చిపోని ఆ దళిత బిడ్డల ప్రేమకు స్వామి ఆశ్చర్యపోయారు , స్వామి తమ గ్రామం వస్తున్నారని తెలిసి పంట పొలాల్లో నుండి పరుగులు పెట్టుకుంటూ వచ్చి ఆనంద భాష్పాలు కార్చినవారు ఎందరో, ఆనాడు రామయ్యని చూసే భాగ్యం మాకు లేదని నేడు ఆ రామచంద్రుడు ఈ చైతన్య స్వామి రూపంలో మమ్ము సాక్షాత్కరించడానికే వచ్చాడని పల్లె జనం చెప్పడం నిజంగా స్వామి చేసిన నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం, ఊళ్ళో మంచినీటి సమస్య ఉన్నదని, చేతి పంపులు రాక ఇబ్బంది పడుతున్నామని ఎన్నోసార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని, గ్రామస్తులు స్వామీజీ దృష్టికి తీసుకొని రాగా రేపే ఆ చేతి పంపు ను మరమ్మతు చేపిస్తామని స్వామి వారికి హామీ ఇవ్వడం జరిగింది అలానే, రెక్కాడితే డొక్కాడని ఓ అవ్వ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నదని కన్న కొడుకులు లేక చేసి పెట్టేవారు లేక ఇల్లు గడవడమే కష్టంగా ఉన్నదని విషయాన్ని గ్రామస్తులు చెప్పగానే శ్రీ నృసింహ సేవా వాహిని నీకెప్పుడూ పెద్ద కొడుకుగా అండగా ఉంటుందని కొంత ఆర్థిక చేయూతనిచ్చి అత్యవసర పరిస్థితి లో మమ్మల్ని అర్ధరాత్రిలు సైతం సంప్రదించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి,మేనేజర్ శివ, సులోచన, సంస్థ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత గంజాయి రవాణా పై ఉక్కుపాదం మోపుతున్న భద్రాద్రి జిల్లా పోలీసులు

- గంజాయి స్మగ్లింగ్ లో పుష్పా తరహా ఎన్ని ఎత్తులు వేసినా జిల్లా పోలీసుల ఇట్టే పసిగడుతున్నారు....
- కొత్తగూడెం పట్టణ పరిధిలో రెండు రోజుల్లో అక్రమంగా తరలిస్తున్న సుమారు 7.5 క్వింటాల గంజాయి స్వాధీనం....
- చాకచక్యంగా తరలిస్తున్న 650 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న లక్ష్మిదేవిపల్లి పోలీసులు....
- నిషేధిత గంజాయి లాంటి వాటిని రవాణా చేస్తే కఠిన చర్యలు డిఎస్పీ అబ్దుల్ రెహ్మాన్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ జనవరి. 04/ అక్షరం టౌన్ న్యూస్ బీనిషేధిత గంజాయి ,డ్రక్స్ లాంటి మత్తు పదార్థాల రవాణాపై భద్రాద్రి జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు .పుష్ప సినీ ఫక్కీలో మొన్న టేకులపల్లి లో బీరువాలో దాచిన 120కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు ,అదే తరహాలో లక్ష్మిదేవిపల్లి పోలిసులు లారీలో ఎరువుల బస్తాల్లో దొంగచాటు న తరలిస్తున్న 650 కేజీల గంజాయిని చాకచక్యంగా వెతికి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా పరిధిలో రెండు రోజుల్లోనే 7.70 క్వింటాల గంజాయిని స్వాధీనం చేసుకుని అక్రమ దారుల్లో గంజాయి రవాణా చేస్తున్న స్మగ్లర్ల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు.




**1,62,50,000 గంజాయిని స్వాధీన చేసుకున్న లక్ష్మిదేవిపల్లి పోలీసులు**

కొత్తగూడెం పట్టణ లక్ష్మిదేవిపల్లి మండలం పోలీసుస్ స్టేషన్ ఎస్.ఐ తన సిబ్బంది తో ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో గురువారం ఉదయం రాజస్థాన్ కు చెందిన లారీ నెం.ఆర్.జె.21 జిబి 5297 గల లారీ చింతూరు నుంచి 650 కేజీల గంజాయిని రాజస్థాన్ కు తరలిస్తున్న క్రమంలో ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద లక్ష్మీదేవి పల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పీ విలేకరులతో సమావేశంలో మాట్లాడుతూ లారీ క్యాబిన్ లో ఎవరికి అనుమానం రాకుండా తరలిస్తున్న 650కేజీల గంజాయి సుమారు 1,62,50,000 విలువ ఉంటుందని ,లారీ యజమాని సుందర్ లాల్ మరియు క్లినర్ సురేష్ ను అదుపులోకి తీసుకొని విచారణ చేయడం జరిగిందని ,అసలు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి లారీ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిషేధిత మత్తు పదార్థాల రవాణా ,వినియోగం పై నిషేధం విధించిందని ఇలాంటి వాటిపై పోలీసుల నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు .

# ప్రజాపాలనకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య**

అక్కన్నపేట/సిద్దిపేట జనవరి 04 (అక్షరం న్యూస్)

గ్రామ గ్రామాన జరుగుతున్న అభయహస్తం దరఖాస్తు స్వీకరణ ప్రక్రియను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య అన్నారు. గురువారం అక్కన్నపేట మండలంలోని నందారం, కపూర్నాయక్ తండా, ధర్మారం, మసిరెడ్డి తండా గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా స్వీకరిస్తున్న అభయహస్తం దరఖాస్తు ప్రక్రియను జిల్లా స్పెషల్ ఆఫీసర్ సరోజా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను అమలుపరిచేందుకు ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తుల ప్రక్రియలను అక్కన్నపేట మండల పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుగూర్తి బాలరాజు, మాజీ ఎంపీటీసీ, పార్టీ సీనియర్ నాయకులు బానోతు భాస్కర్ నాయక్, దరావత్ తిరుపతి నాయక్, పెరుక ఎలీష్, అనిల్ నాయక్, తహసిల్దార్ సంజీవ్ కుమార్, ఎంపీఓ కవికుమార్, అంగన్వాడి సూపర్వైజర్ సుజాత,వివిధ గ్రామాల సర్పంచులు లింగాల ఎల్లయ్య, సంతోష్ నాయక్, కార్యదర్శులు స్వాతి, అశోక్ లతో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 04/ అక్షరం న్యూస్**

ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలారం ప్రదీప్ కుమార్ అన్నారు. గురువారం కాంగ్రెస్ కార్యదర్శి కస్తూరి నరేందర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వట్టినాగులపల్లి గ్రామా సమావేశాలపై చర్చించారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి పరిక్షిస్తానని హామీ ఇచ్చారు. కలసిన వారిలో రాము, జి ముత్యాలు, బి అభిలాష్, డి శివ కుమార్, ఎం ప్రేమ్ కుమార్, అందూరి విఠల్ ఉన్నారు.





# ప్రజాపాలనను వినియోగించుకోవాలి : మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 04/ అక్షరం న్యూస్ : ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చేపట్టిన ప్రజ పాలనా కార్యక్రమంలో భాగంగా 20, 21, వ వార్డులోని ప్రభుత్వ పాఠశాల 60 గజాలలో ఏర్పాటు చేసిన వార్డు సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు దరకాస్తు చేసుకొని పథకాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కమిషనర్ శరత్ చంద్ర, స్థానిక కార్పొరేటర్లు అనిత వెంకటేష్, సాగర్ గౌడ్, మేనేజర్ వేణు గోపాల్ రెడ్డి, డీఈ యాదయ్య, యస్ఈ శివానంద, ఏఈ రాజు, వార్డు ఇంఛార్జి భాస్కర్, సరిత, సీనియర్ నాయకులు గోపాల్ ముదిరాజ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన గ్రామసభలలో రేషన్ కార్డు దరఖాస్తులు స్వీకరించాలి..

- రేషన్ కార్డులు లేని అర్హులైన వారి కి కూడా ఆరు గ్యారెంటీలను వర్తింప చేయాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి.

భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /జనవరి 4 /అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలలో కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని, రేషన్ కార్డులు లేని అర్హులకు కూడా ఆరు గ్యారెంటీలను వర్తింపచేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమతి నాగలక్ష్మి గారితో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల కాలంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని, వందలాదిమంది రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు. ప్రజా పాలన గ్రామసభలలో ప్రభుత్వం ఇచ్చిన దరఖాస్తులు రేషన్ కార్డు జిరాక్స్ కాపీ లేదా నంబరు అడగడం వల్ల రేషన్ కార్డు లేని అర్హులు ఏమి రాయాలో తెలియనటువంటి పరిస్థితులలో ఉన్నారని అన్నారు. రేషన్ కార్డు లేని అర్హులకు 6 గ్యారంటీల పథకాలు అమలు అవుతాయో లేదో అని ప్రజలు ఆవేదన చెందుతున్నారని అందుకోసం ఈ గ్రామ సభలోనే రేషన్ కార్డు కోసం దరఖాస్తులు స్వీకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు..




# ప్రజలు ప్రజా పాలన కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...కౌన్సిలర్ ఉషారాణి

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 04/ అక్షరం న్యూస్**

అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నార్సింగి మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. గురువారం వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని కమీషనర్, సురేంద్ర బాబు, డిఈ నర్సింహ్మారాజులతో కలిసి ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రజలు తమతమ వార్డుల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయ హస్తం కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు.దరఖాస్తులు సమర్పించిన లబ్ధిదారులు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మంజుల, అంగన్‌వాడీ టీచర్లు రాణి, సుకన్య, ఆర్‌పి సోనీ, ఆశా వర్కర్ శంకరయ్య, సూపర్‌వైజర్ జనార్ధన్‌రెడ్డి, లక్ష్మణ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వరికేల్ల భానుప్రకాష్ పాస్ పోర్ట్ పోయినది..



**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం నూతనకల్లు గ్రామానికి చెందిన వరికెల్ల భాను ప్రకాష్ అను నేను ద్విచక్ర వాహనంతో నూతనకల్ మా ఇంటి వద్ద నుంచి తల్లాడ వెళ్తుండగా మార్గమధ్యలో నెంబర్ గల V7387923 పాస్ పోర్ట్ పోయినది. దయచేసి ఇట్టి పాస్ పోర్ట్ ను ఎవరైనా దొరికితే దయచేసి ఈ క్రింద అడ్రస్ కు ఇవ్వగలరు. ఇట్లు, వరికెల్ల భాను ప్రకాష్, నూతనకల్లు, తల్లాడ మండలం ఖమ్మం జిల్లా, సెల్: 7036839034.

## రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు వృద్ధులకు దుప్పట్లు దోమతెరలు పంపిణీ



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి4(అక్షరం న్యూస్):** గంగారం మండల కేంద్రం రైతు వేదిక లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గారి అదేశాల మేరకు రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండల ప్రజలకు దుప్పట్లు దోమతెరలు పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తహశీల్దార్ సిరాము ఎంపిడివో వి అపర్ణ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రతూష ఎంపివో ఏ సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విప్లవ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 4/అక్షరం న్యూస్:** గోదావరిఖని తిలక్ నగర్ లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో గురువారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే విశ్వనాథ్,ఏఐఎస్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాతంగి రాయమల్లు,సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు మిట్ట పెల్లి కుమార్ స్వామిలు మాట్లాడుతూ 1831 జనవరి 1న సావిత్రి బాయి పూలే జన్మించారని,త్యాగశీలత సమాజానికి సేవ చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. అనగారిన వర్గాలకు చదువు నేర్పిన చదువుల తల్లి అని వారన్నారు. 18 41 సంవత్సరానికి ముందు బడుగు బలహీన వర్గాలకు విద్య అక్కరలేదని అప్పుడు అగ్రవర్ణాలు వ్యతిరేకిస్తే 1841 లో స్త్రీల కోసం బాలికల కోసం తొలి పాఠశాలల నిర్మించి విద్యాభ్యాసం నేర్పిన ఘనత సావిత్రిబాయి పూలే అన్నారు.ఆమె పూణేలో మొట్ట మొదటి పాఠశాల నిర్మించి స్త్రీ జనోద్ధరణ కోసం పని చేస్తా ఉంటే అగ్రవర్ణ నాయకులు అధిక ఒత్తిళ్లు. అవమానించిన మొక్కవోని ధైర్యంతో అనగారిన వర్గాలను చైతన్య వంతం చేయడం లో ప్రముఖ పాత్ర పోషించిందని వారు కొనియాడారు. ఆమె అనేక సామాజిక కార్యక్రమాలు చేశారని చిట్ట చివరికి సావిత్రిబాయి పూలే ప్లేగు వ్యాధితో మరణించారని వారన్నారు. అమరు రాలు సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రామకృష్ణ,రత్న కుమార్, ప్రసాద్,సంపత్,కాషీమ్ బానయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా పోచారం ప్రాజెక్ట్ నీటి విడుదల



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 4/అక్ష రం న్యూస్:** యాసంగి పంటల సాగు కోసం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని పోచారం ప్రాజెక్టు బి జోన్ ఆయకట్టుకు గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ బి జోన్ రైతులు రాను న్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీ టిని పొదుపుగా వాడుకుంటూ సద్వినియో గం చేసుకోవాలని సూచించారు కాంగ్రెస్ ప్ర భుత్వం రైతులకు ఎటువంటి ఇబ్బందుల కు గురిచెయ్యదని ఏప్రిల్ నెల వరకు ప్రాజె క్టు నుండి నీటి విడుదల కొనసాగుతుందని రైతులు అధైర్యపడవద్దని సూచించారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్ డి ఓ ప్రభాకర్ నీటి పారుదల శాఖ అధికారులు నాగిరెడ్డి పేట ఎంపీపీ రాజ్ దాస్ జడ్పిటిసి మనోహ ర్ రెడ్డి బొల్లు నరసింహారెడ్డి పోచారం గ్రామ సర్పంచ్ విటల్ రెడ్డి శ్రీధర్ గౌడ్ మాజీ జెడ్పి టిసిలు షేక్ గయాజుద్దీన్ చిన్నబాలి సామే ల్ తిమ్మారెడ్డి మాజీసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి వదలపర్తి మాజీ సర్పంచ్ రామచందర్ రెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలు రైతులు పాల్గొన్నారు

## ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అట్టడుగు ప్రజలకు న్యాయం జరుగుతుంది... మంత్రి తుమ్మల..



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 4 /అక్షరం న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాల అమలు కార్యక్రమంలో భాగంగా గురువారం ఖమ్మం నగరంలో 49 డివిజన్ రామాలయం సెంటర్ నందు కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభయ హస్తం ద్వారా ఆరు గ్యారంటీల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఇప్పటికే రెండు గ్యారెంటీలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామని మిగిలిన పథకాలనుపూర్తి చేస్తామన్నారు. అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకుప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. అర్హులందరికీ దరఖాస్తు ఫామ్ ఇచ్చి దరఖాస్తు చేసుకునే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి కార్పొరేటర్ కమర్తపు మురళి రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు చొరవతో సమస్యను పరిష్కరించిన.. మంత్రి పొంగులేటి





**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని నారయ్య బంజర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బానోతు నరసింహారావు చొరవతో రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓ సమస్యను పరిష్కరించారు. వేంసూర్ మాజీ జెడ్పిటిసి గుగులోతు భాషా నాయక్ తన సమస్య పరిష్కారం కోసం హైదరాబాదులో మంత్రి క్వార్టర్స్ కు వెళ్లారు. తొలుత ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబురు దయాకర్ రెడ్డి, నరసింహారావు కలిసి మంత్రి దగ్గరకు వెళ్లారు. వారు ఇరువురు కలిసి మంత్రికి ఆయన సమస్యను వివరించారు. తక్షణమే స్పందించిన ఆయన పొంగులేటి ఆ సమస్యలు వెంటనే పరిష్కరించారు. దీంతో ఆయన మంత్రితోపాటు చొరవ తీసుకున్న ఇరువురికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఉద్యమ కారులు కె వి కృష్ణారావు వారికి ఎప్పుడూ అండగా ఉంటా..

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్):** ఖమ్మం : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాపర్తి నగర్ 58వ డివిజన్ వివేకానంద కాలనీలో ఉన్న తెలంగాణ స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు ( ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు ) స్వగృహానికి విచ్చేసి తేనేటి విందును ఆస్వాదించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తుపెట్టుకుని ఏ ఆపద వచ్చినా ఎల్లవేళలో వెన్నంటి ఉండి కాపడుకుంటూ వస్తానన్నారు. స్థానికంగా ఉన్న డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తానని హామీ ఇచ్చారు. వారి స్వగృహానికి వచ్చిన సందర్భంగా డాక్టర్ కే వి కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గెలిచిన తర్వాత మమ్మల్ని గుర్తించుకుని ప్రత్యేకంగా మా స్వగృహానికి రావడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు , ప్రముఖ వైద్యులు , వివిధ కుల సంఘాల నాయకులు , ప్రజాసంఘాల నాయకులు , మెడికల్ రిప్రజెంట్లు మరియు స్థానిక డివిజన్ వాసులు పాల్గొన్నారు .

# ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయాలి





- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

ఓదెల/పెద్దపల్లి జనవరి 04(అక్షరం న్యూస్)ఓదెల మండలంలోని కొలానూరు మరియు పెద్ద కొమిర గ్రామ లో గురువారం ప్రజాపాలన కార్యక్రమానికి వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి దరఖాస్ దారులను సమస్యలపై అడిగి తెలుసు కున్న జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం 6 గ్యారంటీ లపై ప్రజాపాలన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులన్నీ ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారుల ఆదేశించారు అదేవిధంగా ప్రతి దరఖాస్తుదారునికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి రసీదు ఇవ్వాలని అన్నారు ఈనెల 6 తారీకు వరకు ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు తీసుకుంటామని ఆ తర్వాత ఎవరైనా మిగిలి ఉంటే ఎంపీడీవో ఆఫీసుకు వచ్చి ఇవ్వాలని అదేవిధంగా ఇది నిరంతర ప్రక్రియ అని ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇలాంటి కార్యక్రమం ఉంటుందని అన్నారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎంపీ వాజిద్ సర్పంచ్ మూల ఉమామహేశ్వరి ప్రేమ్ సాగర్ రెడ్డి ఉపసర్పంచ్ గొలి లింగారెడ్డి తో పాటు ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు?.

# రాబోయే విజయాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలి...



- మాజీ మంత్రి పువ్వాడ..

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 4 /అక్షరం న్యూస్ :** రాబోయే విజయాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని, ఈ నెల 9వ తేదీన హైదరాబాద్ లో జరుగనున్న ఖమ్మం పార్లమెంట్ సమాయత్త సమావేశంలో ప్రతి నియోజకవర్గం నుండి 100 మంది ముఖ్యులతో హైదరాబాద్ లో జరిగే సమావేశంలో తప్పక హాజరు కావాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పిలుపునిచ్చారు.. పార్లమెంట్ ఎన్నికల కోసం భారత రాష్ట్ర సమితి పూర్తి స్థాయిలో సమయత్తమవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ భవన్ వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారితో పాటు ముఖ్య నేతలతో సమాయత్త సమావేశం నిర్వహించనున్నారని అన్నారు. ప్రజా స్వామ్యంలో ఎలాంటి పార్టీలైనా గెలుపు ఓటములు చవిచూస్తూనే ఉంటాయి. ఇది ప్రజా స్వామ్యంలో సాధారణమైన విషయం. ప్రజా స్వామ్య ప్రక్రియలో ఎన్నికలు ఒక భాగం మాత్రమే ప్రజల తీర్పును గౌరవించవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రజలు ఎప్పుడు ఎలాంటి తీర్పు ఇస్తారో ఆ విధంగానే స్వీకరిస్తూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అధిష్టానం మేరకు పని చేయాలని అందులో భాగంగా ఈ నెల 9వ తేదీన జరుగనున్న సమావేశంలో తప్పక పాల్గొనాలి అని అన్నారు.ఁఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం ఆర్జెసి కృష్ణ, భీరెడ్డి నాగచంద్ర రెడ్డి మద్దినేని వెంకట రమణ తాళ్లూరి జీవన్ కుమార్ వైస్ ఎంపిపి గుత్తా రవి, నున్నా మాధవ రావు, తాజ్ఉద్దీన్ శీలంశెట్టి వీరభద్రం ఇస్సాస్ షౌకత్ అలీ మండల అధ్యక్షుడు వీరు నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కలెక్టర్

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 4/అక్షరం న్యూస్:** గోదావరిఖని కళ్యాణ్ నగర్ రాజస్థాన్ భవన్ లో 42వ డివిజన్ లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యవేక్షించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 42వ డివిజన్ కళ్యాణ్ నగర్ రాజస్థాన్ భవన్ లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని పర్యవేక్షించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదేవిధంగా ప్రజా పాలన కార్యక్రమం జరుగుతున్న తీరును అక్కడ ఉన్న ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందు లేకుండా ప్రజా పాలనలకు వచ్చే ప్రజలను వారి యొక్క దరఖాస్తులను అధికారులు తీసుకోవాలని వారికి ఏమైనా అనుమానాలు ఉంటే వారికి తెలియజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సిబ్బందితో అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నగర మేయర్ బండి అనిల్ కుమార్, 42వ డివిజన్ కార్పొరేటర్ బాల రాజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వరరావు,మునిసిపల్ సిబ్బంది ఆర్పీలు అంగన్వాడి టీచర్లు అధిక సంఖ్యలో 42వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# శనక్కాయల నరసింహ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన.. మాజీ ఎమ్మెల్యే సండ్ర





**ఖమ్మం/తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం నరసింహారావు పేట గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శనక్కాయల నరసింహ అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య వారి నివాసానికి వెళ్లి భౌతిక గాయాన్ని సందర్శించి, పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుమారులు బి.ఆర్. ఎస్ పార్టీ నాయకులు సత్యనారాయణ, శ్రీనివాసరావు కి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,కొమ్మినేని. శ్రీనివాసరావు, సుంకర. వెంకట అప్పయ్య,దొడ్డ చిన్న శ్రీను, మారెళ్ళ దేవేందర్,నాగయ్య,నున్న చిన్న తిరుమల్ రావు, తదితరులు ఉన్నారు.

# మెడికల్ కాలేజీ విద్యార్థులతో రామగుండం ఎమ్మెల్యే మాటామంతి





- తల్లిదండ్రుల కళ సాకారం కావాలంటే విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాల్సిందే.
-ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 4/అక్షరం న్యూస్:** ప్రభుత్వ సింగరేణి వైద్య కళాశాలలో కళాశాల సంచాలకులు శ్రీమతి హిమ బిందు ఆహ్వానం మేరకు గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మెడికల్ కాలేజీకి విచ్చేసి వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో మాటామంతి చేపట్టి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యానికిచేరుకోవాలని అంటే క్రమశిక్షణతో ఏకాగ్రతతో తమ బాధ్యతగా విద్యను అభ్యసించడం ద్వారా తల్లిదండ్రుల కల సాకారం అవుతుందని ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించరాదని ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూనే ఉండాలని జ్ఞానం అనేది ఎంత నేర్చుకున్నా ఇంకా మిగిలే ఉంటుందని ఎప్పటికప్పుడు కొత్త విషయాల పట్ల విజ్ఞానం పట్ల మక్కువ పెంచుకోవాలని వైద్య విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉన్న పేషంట్లను పరామర్శించి వారి బాగోగులు తెలుసుకోవడం జరిగింది,వైద్య సిబ్బందితో మాట్లాడి పేషెంట్లకు నాణ్యమైన వైద్యం అందజేయాలని పేషంట్ల పట్ల చులకన భావంతో మెదలరాదని ఏదైనా సమస్య ఉంటే నాకు తెలియజేయడని ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్ ఆయా విభాగాల అధ్యక్షులు విద్యార్థులు,వైద్య అధ్యాపకులు, మెడికల్ కాలేజ్ సిబ్బంది,ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఆకాంక్ష మేరకే పాలన..

- సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్...

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 4 /అక్షరం న్యూస్ :** రాష్ట్రంలో పేద ప్రజల ఆశలు ఆశయాలకు నెరవేర్చేందుకు ప్రజా పరిపాలన అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్అన్నారు. గురువారం సత్తుపల్లి పట్టణంలో 16 17 వార్డులో ప్రజా పాలన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 48 గంటల్లోనే ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీలు అమలుపరిచి కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల పట్ల చిత్తశుద్ధిని నిరూపించిందని అన్నారు. పేద ప్రజలకు వైద్యం భారం కాకూడదని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 లక్షల వరకు పెంచారని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించాలని తెలిపారు. ప్రజలందరూ ఆరు గ్యారెంటీలను సద్వినియోగపరుచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్టీవో అశోక చక్రవర్తి సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ సుజాత మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ వైస్ చైర్మన్ సుజలా రాణి వాట్ కౌన్సిలర్లు రాధిక మేకల భవాని నరసింహారావు సునీల్ రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి.

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 4 అక్షరం న్యూస్ :** పాఠశాల అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ కోరారు. గురువారం ఖమ్మంలో మండలం ఏదులాపురం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. టాయిలెట్ బ్లాకులు మిగిలిన పనులు వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ఆర్ఎంసిఏ కింద చేపట్టిన డైనింగ్ హాల్ తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణం పూర్తి కానందుకు కారణాలు అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులు పూర్తి చేసేలా చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జెడ్పీసీఈఓ అప్పారావు జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్ ఎంపీడీవో రవీందర్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాసుపత్రిలో సదరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి

**మంచిర్యాలబ్యూరో,జనవరి4, (అక్షరం న్యూస్) :**జిల్లాలో ఈ నెల9వ తేదీ నుంచి నిర్వహించే సదరం శిబిరాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రి తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..జిల్లా కేంద్రంలోని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ శిబిరం నిర్వహించడం జరుగుతుందని,గతంలో పొందిన సదరం సర్టిఫికెట్ కాల పరిమితి పూర్తయిన వాళ్ళు రెన్యువల్ కొరకు,నూతన సర్టిఫికెట్ పొందేందుకు అభ్యర్థులు మీ-సేవ కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకొని సకాలంలో హాజరు కావాలని ఆరోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నెల9,24 తేదీలలో శారీరక దివ్యాంగులు-ఆర్థో(100మంది),12,22 తేదీలలో మూగ,చెవుడు(100మంది),19,31 తేదీలలో కంటిచూపు (60మంది),23,30 తేదీలలో మానసిక దివ్యాంగులు(100మంది)శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని,అర్హులైన అభ్యర్థులు సకాలంలో హాజరై ఆ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జిల్లా కు సమాచార శాఖ ఏ.డి ఆఫీస్ మంజూరు..

- టియుడబ్ల్యూజే(ఐజేయు) నేతల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి పొంగులేటి..
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..
- టియుడబ్ల్యూజె (ఐజెయు) హర్షం..
- మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు

**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మం జిల్లా కు సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయాన్ని మంజూరు చేసింది. రాష్ట్ర సమాచార, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రతినిధులు గురువారం సాయంత్రం హైదరాబాదులో కలిసిన సందర్భంలో ఈ విషయాన్ని మంత్రి వెల్లడించారు. ఐజెయు జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, జాతీయ కార్యదర్శి వై. నరేందర్రెడ్డి, టియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు విరాక్అలీ, కె.రాంనారాయణ తదితరులు సమాచార శాఖ మంత్రి పొంగులేటి ని కలిసిన సందర్భంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. రెండు రోజుల క్రితం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని టి యు డబ్ల్యూ జే ఐజేయు జిల్లా నేతలు చేసిన విజ్ఞప్తికి స్పందించిన పొంగులేటి పక్షం రోజులో ఏ.డీ కార్యాలయం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చిన మూడు రోజులకే కార్యరూపంలోకి తీసుకొచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఖమ్మం జిల్లా కేంద్రంగా ఏ.డి కార్యాలయం ఉండేది. తెలంగాణ విభజన తర్వాత కొత్త జిల్లాల ఏర్పాటుతో ఖమ్మం ఏ.డి కార్యాలయం సూర్యాపేట జిల్లాకు తరలి వెళ్ళిన విషయం తెలిసిందే.ఏ.డి ఆఫీస్ మంజూరుతో జిల్లా కు అదనంగా రెండు ఏపీఆర్ఓ పోస్టులు, మూడు పబ్లిసిటీ అసిస్టెంట్ పోస్టులు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక టైపిస్టు, ఒక రికార్డు అసిస్టెంట్ పోస్టులు రానున్నాయి. ఖమ్మంకు ఏ.డి కార్యాలయం మంజూరి పట్ల టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మంజిల్లా శాఖ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు తెలియజేసింది. కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్, సామినేని కృష్ణమురారి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఖదీర్, టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకు సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. సమాచార శాఖ పురోభివృద్ధికి మరింత సహకారం అందించాలని జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని టియుడబ్ల్యూజె (ఐజెయు) కోరింది.

## సిఎండి బలరాంని కలిసిన టీపీసీసీ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 4/అక్షరం న్యూస్:** సింగరేణి భవన్ లో సింగరేణి నూతన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన బలరాం నాయక్ ఐఆర్ఎస్ ను గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ సభ్యులు టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ప్రోటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్ రావు.

## ఎసిసి-3 అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం..

- అంగన్వాడీ టీచర్ ఎన్.పద్మ



**మంచిర్యాలబ్యూరో,జనవరి4, (అక్షరం న్యూస్) :**మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎసిసి- 3 అంగన్ వాడి కేంద్రంలో గురువారం చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.ఆ సందర్భంగా చిన్నారులకు అంగన్ వాడి టీచర్ ఎన్.పద్మ అక్షరాభ్యాసం చేయించారు.ఆ సందర్భంగా టీచర్ మాట్లాడుతూ..అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.ఆ అంగన్ వాడి కేంద్రంలో అందిస్తున్నా సేవలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆ కార్యక్రమంలో అంగన్ వాడి కేంద్రం సహాయకురాలు లత,చిన్నపిల్లలు,తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి కి ఘన నివాళి..



**ఖమ్మం/ తల్లాడ జనవరి 4 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల నారాయణపురం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారా లీగల్ వాలంటరీ గొల్లమందల పద్మ మాట్లాడుతూ.. మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా పేరుపొందిన సావిత్రిబాయి పూలే ఆమె చేసిన సేవలు కొనియాడారు. సంఘసంస్కర్త. ఉపాధ్యాయిని రచయిత్ర సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హెచ్ఎం రఫీ, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావును మర్యాదపూర్వకంగా పెరుగు వెంకట ప్రసాద్..



**ఖమ్మం/వైరా జనవరి 4 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు ని బీఆర్ఎస్ నాయకులు, వైరా 13వ వార్డు స్థానికుడు పెరుగు వెంకట ప్రసాద్ యాదవ్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా రంగారావును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఇరువురు కొద్దిసేపు చర్చించుకున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో వాటికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో కి ఆయనను ఆహ్వానించారు. మరికొద్ది రోజుల్లోనే ఆయన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. తన అనుచరులతో కట్ల రంగారావు ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ చేతులు మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకొనున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉప్పల మడక గ్రామానికి చెందిన వాకదాని శ్రీనివాసరావు ఉన్నారు.

## పొత్కపల్లి గ్రామంలో ప్రజా పరిపాలన కార్యక్రమం



**ఓదెల/ పెద్దపల్లి జనవరి 04(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయస్తం 6 గ్యారంటీల పై ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభ గురువారం స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ జి సత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజల నుండి అభయ హస్తం ఆరు గ్యారెంటీ ల దరఖాస్తులను స్వీకరించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అంతే కాకుండా ఆరు తారీకు వరకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి ఉప సర్పంచ్ శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ఎంపిటిసి రెడ్డి స్వరూప శ్రీనివాస్ ఐకెపి ఎపిఎం లతా మంగేశ్వరి ఎలక్ట్రిసిటీ ఏఈ తోపాటు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో వివాహ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**ఓదెల/పెద్దపల్లి జనవరి 04(అక్షరం న్యూస్ ):** ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చి గ్రామపంచాయతీ కార్యాలయంలో రిజిస్టార్లను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ ఈ సందర్భంగా వివాహ రిజిస్టర్ ను తనిఖీ చేశారు ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తగా రిజిస్ట్రేషన్లు జరపాలని అన్నారు

# అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యం

**- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు**




**నాగర్ కర్నూల్ జనవరి 4(అక్షరం న్యూస్):** ఎంతో మంది ప్రాణ త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అమరవీరులు, ప్రజల ఆకాంక్షలు, అభీష్టం మేరకు స్వచ్ఛమైన, పారదర్శకమైన, అవినీతి రహిత ప్రజాపాలన చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలు హర్షించే విధంగా కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. గురువారం ఉదయం నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి, గోరటి వెంకన్న, పార్లమెంట్ సభ్యులు రాములు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జడ్పీ చైర్మన్ శాంత కుమారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేసి విద్యార్థులు, ఉద్యోగులు సకల జనులు పోరాటం చేసినందుకు అప్పటి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందని అన్నారు. కానీ అమరవీరుల ఆకాంక్ష, ప్రజల అభీష్టం మేరకు గత ప్రభుత్వం పరిపాలన చేయలేదని ప్రజలు ఆగ్రహించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. అందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆకాంక్షలు నెరవేరే విధంగా ప్రజల అభీష్టం మేరకు ప్రజాపాలన కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఇందుకు ఆయా శాఖల అధికారులు వారి సిబ్బంది పారదర్శకంగా. అవినీతి రహితంగా ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు స్వచ్ఛమైన, పారదర్శక పాలన అందించేందుకు అధికార యంత్రాంగం - ప్రజాప్రతినిధులు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధిలో నాగర్ కర్నూల్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపి , నూతన ఒరవడికి నాంది పలుకు దామని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయా శాఖల వారీగా మంత్రి సమీక్ష నిర్వహించారు. అందులో అతి ప్రధానమైన మిషన్ భగీరథ, ఇరిగేషన్, పౌర సరఫరాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, విద్యుత్, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల పై సమీక్ష నిర్వహించారు. మొదటగా మిషన్ భగీరథ పై సమీక్ష నిర్వహిస్తూ వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ తాగు నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 41వేల కోట్ల నిధులతో గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం చేపట్టిందని, కానీ సరైన ప్రణాళిక లేక పర్యవేక్షణ సరిగ్గా లేక
మిషన్ భగీరథ పథకం లోపభూయిష్టంగా తయారైందన్నారు. ఇప్పటికీ చాలా గ్రామాల్లో ఇళ్ళకు మిషన్ భగీరథ నీరు అందటం లేదన్నారు. అసలు నిర్వహణ చాలా అద్వానంగా ఉందనీ నిర్వహణకు అవసరమైన సిబ్బంది లేక కలుషిత నీరు సరఫరా కావడంతో ప్రజలు నీళ్ళు తాగటం లేదన్నారు. తమ నియోజకవర్గంలోని చాలా ఆవాసాలకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి, వంశీకృష్ణ, ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తెచ్చారు. దీనిపై మంత్రి అధికారులను వివరణ కోరగా. సమగ్ర సమాచారం, వివరణ రాకపోవడంపై మంత్రి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం పదిరోజుల్లో అన్ని గ్రామాల్లో సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి సమస్యల పై నివేదిక సమర్పించాలనీ అందుకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.

సమస్య ఎక్కడ ఉందో కనుగొని పరిష్కరించాలని, సూక్ష్మ స్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ఏజెన్సీలకు బిల్లులు గుడ్డిగా చెల్లించవద్దని, ఆవాసాలకు ఎంత తాగునీరు సరఫరా అయ్యింది అనే నివేదిక పై స్థానిక ప్రజా ప్రతినిధులతో పాటు గ్రామ మహిళా సమాఖ్య సంతకాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని, మహిళల సంతకం లేకుండా బిల్లులను జనరేట్ చేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

అనంతరం ఇరిగేషన్ పై సమీక్షిస్తూ పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎంత నిధులు ఖర్చు చేశారు, ఇంకా ఎంత పని మిగులు ఉందని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటి వరకు 30-40 శాతం పని పూర్తి కాలేదని, అసలు ప్రధాన కాలువల పని అలాగే పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఇరిగేషన్ పై పూర్తి వివరాలు సిద్ధం చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు.

పౌర సరఫరాల శాఖ సమీక్షిస్తూ ఇప్పటి వరకు ఎంత వరి ఏ ఏ మిల్లులకు ఇచ్చాము, ఎఫ్.సి. ఐ కి తిరిగి ధాన్యం ఎంత ఇవ్వడం జరిగింది, ఇంకా పెండింగ్ ఎంత ఉందో మండలం వారీగా నివేదిక సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఇచ్చిన వరికి ధాన్యం ఇవ్వకుండా ఉన్న మిల్లుల పై ఆర్ అండ్ ఆర్ యాక్టు కింద రికవరీ పెట్టాలని మంత్రి ఆదేశించారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 గ్యాస్ పంపిణీ పథకం అమలు కోసం కసరత్తు ముమ్మరం చేసిందని, దీనికి సంబంధించి గ్యాస్ కనెక్షన్లపై పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఎంతమందికి గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి? కొత్తగా ఇంకా ఎన్ని కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందో? సమగ్ర సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. జనవరి 31 లోగా గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబాలకు గ్యాస్ కనెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలోనే దీనిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని, అప్పటిలోగా నివేదికను సిద్ధం చేయాలని చెప్పారు.

పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖల పై సైతం సమీక్ష నిర్వహించి త్వరలోనే ఒక్కో శాఖ వారీగా సమీక్ష నిర్వహిస్తామని అందువల్ల శాఖకు సంబంధించిన పూర్తి నివేదికలు వారం రోజులు ముందుగానే ఆయా శాసన సభ్యులకు, తనకు అందజేయాలని అదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న అచ్చంపేట శాసన సభ్యులు డా. వంశీ కృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోనీ చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు రావడం లేదని అందువల్ల బోర్లు వేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని మంత్రిని కోరారు. ఇరిగేషన్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి సాగు నీటికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద నార్లపూరు నుండి నీరు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సూచించారు. అదేవిధంగా ఇంజనీరింగ్ శాఖకు సంబంధించి ఎస్. డి.ఎఫ్. కింద చేసిన పనులు నాణ్యత లేవన్నారు. క్వాలిటీ కంట్రోల్ ధృవీకరణ, ఇంజనీరింగ్ అధికారుల పరిశీలన లేకుండా బిల్లులు చెల్లించవద్దని అధికారులను ఆదేశించారు. అచ్చంపేట లో వంద కడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందని కానీ అందులో తగిన సిబ్బంది, వైద్య యూనిట్లు లేవని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 168 మంది వైద్య సిబ్బంది ఉండాలని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి వైద్య శాఖకు పంపించాలని తెలియజేశారు. ఐ.సి.యు. వెంటిలేటర్ లేకుండా ఎలా పనిచేస్తాయని ప్రశ్నించారు. డయాలసిస్, సెంట్రల్ ఆక్సిజన్ యూనిట్లు అవసరం ఉన్నట్లు ప్రతిపాదనలు పంపించాలని వైద్య అధికారులను ఆదేశించారు.

సమీక్ష సమావేశంలో పాల్గొన్న కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సైతం అచ్చంపేట శాసన సభ్యులు లేవనెత్తిన అంశాలనే సమీక్షలో లేవనెత్తారు. మిషన్ భగీరథ, వైద్యం, ఇంజనీరింగ్ పై అధికారులకు ప్రశ్నలు సంధించారు. ఇప్పటివరకు చేపట్టిన పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి. రాములు మాట్లాడుతూ పౌర సరఫరాల శాఖ పై ఒక రోజు పూర్తి సమీక్ష చేయాల్సిన అవసరం ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు. రఘుపతి పేట కల్వకుర్తి మధ్య ఉన్న రామగిరి వంతెన పనులు ఆగిపోయాయని దానిని పూర్తి చేస్తే ప్రజల రాకపోకలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

వెంటనే స్పందించిన మంత్రి రామగిరి వంతెన పనులు వెంటనే తిరిగి ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను అదేశించారు.

ఎమ్మెల్సీ కుచుకుళ్ల దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, జడ్పి చైర్మన్ శాంత కుమారి, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీతారామ రావు, జడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, జడ్పీటిసి లు, ఎంపిపి లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేత

**- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిఆర్.వికె.ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ జనవరి.04/ అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు విద్యుత్, ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ను హైదరాబాద్ లోని మంత్రి సచివాలయంలో టిఆర్.వీకే. ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ కార్మిక సమస్యలను పరిష్కరించుట కొరకు తగు నిర్ణయాలు తీసుకుంటామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కెవి. జాన్సన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్ ,రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్, రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ వి. నిరంజన్, ఎస్పీ.డిసి.ఎల్ కంపెనీ అధ్యక్షులు ఎండి యూసుఫ్, టీఎస్ ట్రాన్స్కో కంపెనీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.దేవేందర్ రెడ్డి, పి. రాములు పాల్గొన్నారు.



# ప్రపంచ అంధులకు జ్ఞాన కవాటాలను ప్రసాదించిన మహనీయుడు బ్రెయిలీ

**- పాల్వంచ టివిపిఎస్ ఆధ్వర్యంలో బ్రెయిలీ జయంతి వేడుకలు ముఖ్యఅతిథిగా హాజరైన : కొత్వాల**



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /జనవరి.04/ అక్షరం న్యూస్:** అంధులకు లిపి నిర్మాత, వారి ఎదుగుదలకు మార్గదర్శి బ్రెయిలీ అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో గురువారం పాల్వంచలో అంధుల లిపి నిర్మాత లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ప్రక్కన వికలాంగుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్వాల పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ బ్రెయిలీ లైన్ టైపు పద్ధతిలో చదువుకొని 17 సంవత్సరాల వయసులోనే ప్రొఫెసర్ గా నియమింపబడి, అంధులు తేలికగా చదవగలిగే లిపి తయారుకై కృషి చేసి అంధుల పాలిట దైవం అయ్యారన్నారు. అయన తయారు చేసిన లిపితో చదువుకొని అనేక మంది అంధులు ఉన్నత పదవులు అధిరోహించారని కొత్వాల ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమాల్లో టివిపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గండపునేని, దివ్యాంగ ఉద్యోగ సంఘాల బాధ్యులు , మండల అధ్యక్షులు అబ్దుల్ నయీమ్, బిందు, అజహారుద్దీన్, అల్తాఫ్, జుర్రిబాబు, సునీత, స్వప్న, ఫాతిమా, శారద, ప్రభాకర్, ప్రియాంక, సాజిద్, కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము, గండు భరత్, ఉండేటి శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీపై అవగాహన కార్యక్రమం

**నల్గొండ/ అడవి దేవులపల్లి/ జనవరి 4/ అక్షరం టౌన్ న్యూస్:** అడవి దేవులపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు మరియు కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రజాపాలన దరఖాస్తులు డేటా ఎంట్రీ పై ఏర్పాటుచేసినఅవగాహన కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి శ్రీ పి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ ల్లో సేకరించిన దరఖాస్తులను ఈనెల 17వ తేదీ లోపు డేటా ఎంట్రీ పూర్తి చేయాలన్నారు ప్రజా పాలన కార్యక్రమం దరఖాస్తుల సేకరణ 6వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు ముగించనున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో తహశీల్దార్ శ్రీరామ్ సురేష్ కుమార్ ఎంపిడిఓ మసూద్ షరీఫ్ నాయక్ తహసిల్దార్ శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ మరియు పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.








Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609